జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 27 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మెడికల్ అన్‌ఫిట్‌గా తేలిన ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

- మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త
- వారికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం
- 2020 జనవరి 1 తర్వాత అన్‌ఫిట్ అయిన వారికి వర్తింపు
- ఈ నిర్ణయంపై ఉద్యోగ వర్గాల్లో హర్షం



**అమరావతి**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో పనిచేస్తూ వైద్యపరమైన కారణాలతో అనర్హులుగా (మెడికల్ అన్‌ఫిట్) తేలిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. అలాంటి వారికి ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత, అంటే 2020 జనవరి 1 నుంచి మెడికల్ అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన ఉద్యోగులందరికీ ఈ నిర్ణయం వర్తిస్తుంది. అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయిన అనేక మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు - మిగతా3లో



## వినియోగదారుల భద్రతే లక్ష్యం

- అగరుబత్తీలపై కేంద్రం కొత్త ప్రమాణాలు...
- అగరుబత్తీల తయారీలో కీలక మార్పులు
- బీఐఎస్ కొత్త ప్రమాణాలు విడుదల
- పలు హానికర రసాయనాలు, సువాసనల వాడకంపై నిషేధం
- నాణ్యమైన ఉత్పత్తులకు బీఐఎస్ స్టాండర్డ్ మార్క్
- భారత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో పెరగనున్న ఆదరణ

## మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి



- సూపర్‌మ్యాన్ కంటే మన హనుమంతుడు గొప్పవాడు
- బ్యాట్‌మాన్, ఐరన్‌మ్యాన్ కంటే అర్జునుడు గొప్పయోధుడనే విషయాలను వివరించాలి
- రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవరూ లేరు
- రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారు
- దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారు
- ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు


**తిరుపతి**

స్పైడర్‌మ్యాన్ వంటి సూపర్ హీరోల కంటే మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్‌మ్యాన్ కంటే మన హనుమంతుడు గొప్పవాడని.. బ్యాట్‌మాన్, ఐరన్‌మ్యాన్ కంటే అర్జునుడు గొప్పయోధుడనే విషయాలను వివరించాలని చెప్పారు. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవరూ లేరని.. రామరాజ్యం గురించి తెలపాలన్నారు. తిరుపతిలో నిర్వహించిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం మాట్లాడారు. అవతార్ సినిమా కంటే భారతం, రామాయణాలు గొప్పవని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని చంద్రబాబు చెప్పారు. ఎవరు మంచివాళ్లో.. ఎవరు చెడ్డవాళ్లో వివరించాలని సూచించారు. దీనివల్ల పిల్లలకు మంచి, చెడుల మధ్య వ్యత్యాసాలు తెలుస్తాయన్నారు. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో - మిగతా3లో



### ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గింపు.. కేంద్రం స్పందన ఇదే

- ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై
- ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం
- జీఎస్టీ రేట్లను సరైన ప్రక్రియ తర్వాత జీఎస్టీ కౌన్సిల్ మాత్రమే నిర్ణయించగలదు
- అలాగే, ఈ పిటిషన్‌పై స్పందించడానికి రెండు రోజుల సమయం సరిపోదు




## శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదు

- తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టం
- తిరుపతిలో జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరణ
- రాజకీయ నేరస్థుల పట్ల అత్యంత కఠినంగా ఉండాలని పోలీసులకు సూచన
- భక్తుల్లో ధైర్యం నింపేలా పోలీసుల విధులు



**అమరావతి**

రాజకీయాల మాటున అరాచకాలు చేసి, దాన్ని ప్రభుత్వ చేతగాని తనంగా చూపించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అలాంటి రాజకీయ నేరస్థుల పట్ల అత్యంత కఠినంగా ఉండాలని పోలీసులకు సూచించారు. హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి తిరుపతి జిల్లా నూతన పోలీసుస్టేషన్‌ను చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఠాణా అత్యాధునికంగా ఉందని ప్రశంసించారు. తిరుపతిని నేరరహిత జిల్లాగా మార్చాలన్నారు. దేశ, విదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించాలన్న సీఎం, వైకుంఠ ఏకాదశి సంధర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను విరివిగా వినియోగించాలని సూచించారు. భక్తుల్లో ధైర్యం నింపేలా పోలీసుల విధులు : తిరుమలకు వచ్చే యాత్రికులకు భద్రత కల్పించడంలో రాజీ లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల్లో ధైర్యం నింపేలా పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడవద్దని దిశానిర్దేశం చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సాంకేతికతను వినియోగించుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. డ్రోన్స్ ద్వారా పెట్రోలింగ్ చేస్తే విజువల్స్ ఆధారాలుగా మారతాయని ఇన్విజిబుల్ పోలీస్, విజిబుల్ పోలీసింగ్ ఉండాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం తిరుపతి అని కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారన్నారు. - మిగతా3లో



## గడువులోగా ప్రాపర్టీ వివరాలివ్వండి

- ఏఐఎస్ ఆఫీసర్లకు కేంద్రం వార్నింగ్
- ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు కేంద్రం హెచ్చరిక
- నిర్దేశిత గడువులోగా తమ ప్రాపర్టీ వివరాలను వెల్లడించాలి
- వివరాలు పొందుపరచడంలో జాప్యం జరిగితే ప్రమోషన్లు కోల్పోయే అవకాశం ఉన్నట్లు అధికారిక ప్రకటన



## హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్

- వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు
- ఫిర్యాదులు అందినట్లు తెలిపిన రణధీర్ జైస్వాల్
- భారత సంతతి వ్యక్తి మృతిపై కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అన్న భారత్

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్‌కు ఊరట



- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ
- ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం
- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు
- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు
- ఫ్యాన్ పేజీలకు మినహాయింపు... స్పష్టమైన డిస్‌క్లెయిమర్ తప్పనిసరి

## ఢిల్లీలో కాలుష్య సంక్షోభానికి వాళ్లే పరిష్కారం కనుగొంటారు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం.
- ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉంది'



# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ ఎన్నో పురాణగాథలతో కూడిన సినిమాలు చేశారని గుర్తుచేశారు. వాటి ద్వారా చైతన్యం తెచ్చిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు.



**2047 నాటికి ప్రపంచశక్తిగా భారత్**

"మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదు. దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయి. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చింది"అని సీఎం పేర్కొన్నారు.

**బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బడ్జెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం"అని జితేంద్రసింగ్ తెలిపారు.

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది: మోహన్ భాగవత్**

ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. "సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందుకెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం" అని మోహన్ భాగవత్ అన్నారు.

# మేకపాటి స్థానంలో కొత్త నేత



**నెల్లూరు :** జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా చాలా కుటుంబాలు అండగా నిలిచాయి. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నేతలు తమ సొంత పార్టీలను వదిలి జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కానీ ఆ పార్టీలో అనుకున్న స్థాయిలో గుర్తింపు సాధించుకోలేకపోయారు. దీంతో ఒక్కొక్కరు బయటకు వెళ్ళిపోయారు. ఇప్పుడు మరో పొలిటికల్ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అటు జగన్మోహన్ రెడ్డి సైతం ఆ ఫ్యామిలీని లైట్ తీసుకోవడంతో ఇక పార్టీలో ఉండడం భావ్యం కాదని భావిస్తున్నట్లు సమాచారం. వారి స్థానంలో ప్రత్యామ్నాయ నేతను బరిలోదించేందుకు అప్పుడే అన్వేషణ ప్రారంభించారట జగన్మోహన్ రెడ్డి. దీంతో ఆ ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు పరిమితమైంది. ఎన్నికల ముంగిట ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమయంలోనే నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి ఫ్యామిలీ చేరింది. మేకపాటి రాజమోహన్ రెడ్డి సీనియర్ పొలిటీషియన్. 1989 నుంచి ఆయన ఎంపీగానే పోటీ చేస్తూ గెలుస్తూ వచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎంపీ పదవిని వదులుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. 2012 ఉప ఎన్నికల్లో గెలిచారు కూడా. 2014 ఎన్నికల్లో సైతం ఆయనే సత్తా చాటారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్నారు. ఆయన బదులు కుమారుడు గౌతమ్ రెడ్డి రంగంలోకి వచ్చారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహిత నేత గౌతమ్ రెడ్డి. ఆయన వల్లే ఆ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరింది. 2019 ఎన్నికల్లో గౌతంరెడ్డి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. అయితే 2022లో చనిపోయారు గౌతమ్ రెడ్డి. ఆయన స్థానంలో తమ్ముడు విక్రమ్ రెడ్డి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ జగన్ మంత్రిగా అవకాశం ఇవ్వలేదు. అప్పటినుంచి మేకపాటి ఫ్యామిలీలో ఒక రకమైన అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికలకు ముందు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. దీంతో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డికి టికెట్ ఇచ్చారు జగన్. అయితే నెల్లూరు జిల్లాలో నేతలంతా బయటకు వెళ్లిపోవడంతోనే జగన్ మేకపాటి ఫ్యామిలీకి రెండో టిక్కెట్ కల్పించారు. కానీ 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రాజమోహన్ రెడ్డి కి ప్రాధాన్యత తగ్గించారు జగన్మోహన్ రెడ్డి. ఈ నేపథ్యంలో వ్యాపారాలు పై దృష్టి పెట్టింది మేకపాటి ఫ్యామిలీ. ఇటీవల నెల్లూరు వచ్చిన రాజమోహన్ రెడ్డి పార్టీ అధినేత తీరు మార్చుకోవాలని సూచిస్తూ విలువైన సలహాలు ఇచ్చారు. అయితే దీనిని సానుకూలంగా తీసుకోకుండా ప్రతికూలంగా తీసుకున్నట్లు తెలుస్తోంది జగన్మోహన్ రెడ్డి. అందుకే ఆయన స్థానంలో టిడిపిలో ఉన్న ఒక బడా నేతను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం టిడిపిలో ఎంపీగా ఉన్న ఓ నేతను నెల్లూరుకు రప్పించి ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అతని కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇస్తానని కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈ పరిస్థితులు చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ సీనియర్ నేత దూరమైనట్టే.

# రచ్చకెక్కుతున్న టిక్కెట్ రేసు

**విజయవాడ :** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైముంది. కానీ ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ రేసు రచ్చకెక్కుతోంది. మరీ ముఖ్యంగా టీడీపీలో టికెట్ ఫైట్ మామూలుగా లేదు. గత ఎన్నికల్లోనే దాదాపు 50 మంది నేతలు టికెట్ త్యాగం చేయాల్సి వచ్చింది. ఇందులో 20 మంది వరకు సీనియర్ లీడర్లు పార్టీ గెలుపు కోసం..పొత్తుల్లో సీటును వదులుకోవాల్సి వచ్చింది.మరికొన్ని చోట్ల యువనేతలకు నామినేటెడ్ పోస్టుల హామీ ఇచ్చి టికెట్ రేస్ నుంచి తప్పించారు. ఇంకొందరు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందని..అప్పుడు కచ్చితంగా టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కట్ చేస్తే అసెంబ్లీ సీట్ల పెంపుపైన స్పష్టత వచ్చింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీలో 50, తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరగాల్సి ఉంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరగాలి. కానీ 2029 ఎన్నికల్లోపే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాదని కేంద్రం క్లారిటీ ఇచ్చింది.అయితే 2026లో జనగణన చేపడుతుంటంతో ఇప్పుడు అసెంబ్లీ స్థానాల పెంపు చేయకుండా..సెన్సెస్ పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చే అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు పాత నియోజకవర్గాలతోనే జరుగనున్నాయి. 2029 ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఆశపడ్డ పార్టీలకు, రాజకీయ నేతలకు బిగ్ షాక్ ఇచ్చినట్లు అయింది. 2024లో కూటమిలో భాగస్వామి అయిన టీడీపీ తమ నేతలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు నానా అవస్థలు పడింది.గత ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు చేసేందుకు చివరి క్షణం వరకు బుజ్జగింపులు, సామాజిక సమీకరణాలు, పార్టీలో సీనియర్లకు హామీలు చాలా ప్రాసెస్ నడిచింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల పంపకం కూడా టీడీపీ హైకమాండ్‌కు ఇబ్బందికరంగా మారింది.టీడీపీకి పట్టు ఉండి..లీడర్ స్ట్రాంగ్‌గా ఉన్న చోటే జనసేన, బీజేపీ టికెట్ కోసం పట్టుబట్టడంతో..చాలా మంది తెలుగు తమ్ముళ్లు సీటు త్యాగం చేశాయి. అధికారంలోకి వస్తే ఏదో పదవి దక్కుతుందని ఆశపడి..ఇప్పటికి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోపు అసెంబ్లీ సీట్ల పెంపు అయ్యే పని కాదన్న క్లారిటీ వచ్చింది.టీడీపీ హైకమాండ్‌కు ఇప్పటినుంచే గుబులు మొదలైందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికలప్పుడే.. గెలుస్తున్నాం.. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా మిమ్మల్ని స్యాటిస్ఫై చేస్తామని కింద మీద పడి హామీ ఒప్పించి టికెట్ త్యాగానికి ఒప్పించారు. ఈ సారి టికెట్ల కేటాయింపు ఎలా.? అసలే ఐదేళ్లు పవర్‌లో ఉంటాం. పైగా అసంతృప్తులు, లీడర్ల వర్గపోరు ఉండనే ఉంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపునకు ఇవన్నీ అడ్డంకిగా మారనున్నాయి. ఏం చేసేదని ఇప్పటినుంచే ఆలోచనలో పడిందట టీడీపీ అధిష్టానం. చాలాచోట్ల కూటమిలో వర్గపోరు నడుస్తోంది. స్టార్టింగ్లో కాస్త రచ్చకెక్కిన లీడర్లు..అధినేతల ఆదేశాలతో.. సర్దుకోకపోయినా.. గొడవ అయితే పడట్లేదు. కలిసి పనిచేయడం కూడా అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులున్న వేళ..అసెంబ్లీ ఎన్నికల టికెట్ రేసు..ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో కాక రేపుతోంది. అక్కడక్కడ తెలుగు తమ్ముళ్లే తగువ పడుతుంటే..మరికొన్ని చోట్ల, జనసేన, బీజేపీ నేతలతో టీడీపీ నేతలకు టికెట్ ఫైట్ నడుస్తోంది. ఎన్నికల టైమ్ వచ్చే సరికి టికెట్ రేసు, ఆశావహుల ప్రయత్నాలు జోరందుకోవడం ఖాయం. ఇప్పటినుంచే ప్రత్యామ్నాయం ఆలోచించడం.. సాధ్యమైనంత వరకు లీడర్లకు టికెట్‌పై క్లారిటీ ఇవ్వడం వంటివి టీడీపీ అధిష్టానం మదిలో ఉన్న అస్త్రాలుగా చెబుతున్నారు. గత ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతో పాటు..కొందరిని పార్టీ పొలిట్ బ్యూరోలోకి.. మరికొందరిని జిల్లా పార్టీ అధ్యక్ష పగ్గాలు..ఇంకొందర్ని ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులుగా పంపించాలనేది బాబు ఆలోచనగా చెబుతున్నారు.

## శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదు

-మొదటిపేజీ తరువాయి

దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించడం ద్వారా పోలీసులు అందించే సేవల పట్ల ప్రజల్లో గౌరవం పెరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో సురక్షితంగా ఉంటామన్న భావన ప్రజలు, భక్తుల్లో కలిగేలా పోలీసులు సేవలు ఉండాలన్నారు.

"తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయం అందర్నీ ఆకట్టుకునేలా ఉంది. దేశవిదేశాల నుంచి తిరుమల వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించాలి. రౌడీయిజం చేస్తే రాష్ట్రం నుంచి బహిష్కరిస్తాం. పోలీసులు టెక్నాలజీని సమర్థంగా వాడుకుని నేరాలు నియంత్రించాలి. సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం. సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి.

**శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదు**

2019-24 మధ్య పాలకులు శాంతిభద్రతలు భ్రష్టు పట్టించారని తిరుమల, తిరుపతిలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించారని సీఎం చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్నా శాంతిభద్రతల్ని చేతుల్లోకి తీసుకోలేదన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదని సీఎం పునరుద్ఘాటించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదని అన్నారు. పోస్టర్ల వద్ద కత్తులతో జంతు బలి చేసి ఫ్లెక్సీలపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తారా అని సీఎం ప్రశ్నించారు. రప్పారప్పా అంటూ కొందరు రెచ్చిపోతున్నారని వైఎస్సార్సీపీని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పుట్టినరోజు వేడుకల పేరిట జంతుబలులు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. నేరాలు చేసే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్‌కు ఊరట

టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది. తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి 'ఫ్యాన్ పేజీ' అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

## మెడికల్ అన్‌ఫిట్‌గా తేలిన ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

-మొదటిపేజీ తరువాయి

ఈ ఉత్తర్వుల వల్ల గణనీయమైన భరోసా లభించనుంది. గతంలో ఆర్టీసీలో ఉండగా మెడికల్ అన్‌ఫిట్‌గా తేలితే ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చేది. అయితే, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో, వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, వారి అర్హతలకు అనుగుణంగా ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా చర్యతో బాధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత లభించనుంది. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. దీనిపై ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ఏపీఎస్ఆర్టీసీ నుంచి ప్రభుత్వ సేవల్లోకి జనవరి 2020 లో విలీనం అయిన ఉద్యోగులు, వైద్యపరంగా విధులకు అనర్హులుగా ప్రకటించబడిన ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వికలాంగుల హక్కుల చట్టం?2016 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో నియామక అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వివరించారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆమోదించిన జాబితాలోకి రాని వైద్య కారణాల వలన అనర్హులైన ఉద్యోగులకు, ఆర్టీసీ లో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మానిటరీ కాంపెన్సేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుకూలత ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరూ నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## బెజవాడలో 51 పంచాయితీల విలీనం

**విజయవాడ :** అమరావతి రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. మరోవైపు విజయవాడ, గుంటూరు నగరాలతో అమరావతిని కలుపుతూ అభివృద్ధి చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేరే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అమరావతికి ఇంకా నగర రూపురేఖలు ఏర్పడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తోంది. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఐటీ కంపెనీలను తీసుకురావాలన్న ఆలోచనతో ఉంది. అందుకే ఇప్పుడు విజయవాడ ను గుర్తించి గ్రేటర్ గా మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 75 గ్రామపంచాయతీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన త్వరలో అమలు చేయనున్నట్లు సమాచారం. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ సివిక్ బాడీగా అప్గ్రేడ్ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి మహా విజయవాడ ప్రతిపాదనలను అందించారు. దీంతో విజయవాడ మహానగరం ఆవిర్భావానికి అడుగులు పడినట్లు అయింది. 2017లో నగరపాలక మండలి 51 పంచాయితీల విలీనం ప్రతిపాదన చేయగా.. ఇప్పుడు ఆ జాబితాలో మరో 24 పంచాయితీలను చేర్చారు. దీంతో విజయవాడ ప్రస్తుత జనాభా 23.5 లక్షల నుంచి రెట్టింపు కానుంది. నగర పరిమాణం ఐదు రెట్లు పెరగనుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రస్తుతం ఉన్న 61.8 చదరపు కిలోమీటర్ల నుంచి.. 500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది.ఈ విలీన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ఆమోదిస్తే.. విశాఖపట్నందాటి రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గా విజయవాడ అవతరించనుంది. అయితే ఈ విలీన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. విలీనం కాకుండా వికేంద్రీకరణ కావాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనపై పౌర సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది. గ్రేటర్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా కొన్ని వర్గాలు వ్యతిరేకించడం జరుగుతోంది. గతంలో హైదరాబాద్ విషయంలో కూడా ఇలానే జరిగింది. ప్రభుత్వం మాత్రం స్ట్రాంగ్ గా నిర్ణయించుకుంటే మాత్రం విజయవాడ గ్రేటర్ గా మారడం ఖాయం.తాజాగా విజయవాడను గ్రేటర్ సిటీగామార్చాలన్న ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో.. అమరావతిలో కలపాలన్న డిమాండ్ తెరమరుగు అయినట్టే. అయితే ఇప్పుడు రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఒక నగరం అవసరం. ఐటీ పరిశ్రమలన్నీ విశాఖకు వెళ్ళిపోతున్నాయి.

# ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవ వేడుకలు







## సిపిఐ పార్టీ లో పని చేయడం నా అదృష్టం: సిపిఐ మండల కార్యదర్శి రాము

**వేలేరుపాడు:26 డిసెంబర్వేలేరుపాడు: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి వేడుకలను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు . మండలంలోని మేడేపల్లి గ్రామం నుండి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరణ చేసి కేక్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన పలువురు నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవటం అంతటి గొప్ప పార్టీలో మనం పని చేయటం ఎంతో గర్వకారణమన్నారు. పేదవాడికి అండగా నిలిచిన ఎర్రజెండా అలుపెరగని, వెనుతిరగని ఉద్యమాలు అనేక పోరాటాలు చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసానిస్తూ సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. వెట్టిచాకిరి, మహిళా సమస్యలు, భూ సమస్యలు, రైతాంగం, కార్మిక, కర్షక వర్గాల సమస్యలపై అనేక ఉద్యమాలు సిపిఐ చేసిందన్నారు. భవిష్యత్తులో ప్రజా శ్రేయస్సు కొరకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యర్ర మధు, మహిళా సమాఖ్య నాయకురాలు రమాదేవి, స్థానిక నాయకులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే ప్రసాద్, కరటం వెంకటేశ్వర్లు, బుడిపిటి జాన్ బాబు, కోటేశ్వరరావు, దుర్గారావు, బంధం నాగేశ్వరరావు, కంగాల గంగరాజు, కాక ముత్యాలరావు, మచ్చ చంద్రరావు, గోపి వర్మ, తొర్లకుంట హనుమంతరావు, తెల్లం మహేష్, పండా హుస్సేన్, మడకం రాజులు తదితరులు పాల్గొన్నారు

# మేజర్ పంచాయతీకి,ఇంచార్జ్ పాలన ఇంకెన్నాళ్లు ?

## సకాలంలో సేవలందక ప్రజల ఇబ్బందులు

**దువ్వూరు, డిసెంబరు 26 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం దువ్వూరు మేజర్ గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శి తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఇంచార్జి కార్యదర్శి గా సత్యనారాయణ విధులు నిర్వహిస్తూ బదిలీలలో మైలవరం మండలానికి బదిలీ అయ్యారు.నీలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు కొన్ని నెలలు ఇంచార్జి కార్యదర్శి గా నెట్టుకోనివచ్చారు. రెండు వారాల ముందర కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం దువ్వూరు ఈఓపిఆర్డీ హరికృష్ణ ఇంచార్జి కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారు. దువ్వూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఇంచార్జ్ కి పరిమితం అవుతున్నారని.దువ్వూరు పంచాయతీ కార్యదర్శిగా రావడానికి ఎవరు ఆసక్తి చూపడం లేదంటూ గ్రామ ప్రజలు గుస గుస లాడుకుంటున్నారు.ఇప్పటికి అయినా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి దువ్వూరు గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శి లేకుండా,రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని దువ్వూరు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# పార్టీలో కష్టపడిన వారికే అధిష్టానం గుర్తిస్తుంది పదవులు అందిస్తుంది





## గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఘనంగా గుంతకల్లు నియోజకవర్గం నుండి ఎంపికైన పార్లమెంట్ టిడిపి పార్టీ కమిటీ సభ్యులకు సన్మానం

**గుంతకల్లు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే అధిష్టానం గుర్తిస్తుంది పదవులు అందిస్తుందని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారా యణ స్వామి అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం నుండి ఎం పికైన పార్లమెంట్ టిడిపి పార్టీ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం చేసిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మరియు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. గుంతకల్లు నియోజకవర్గం నుండి పార్లమెంట్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా గుమ్మనూరు వెంకటేష్,ఎస్ బద్రి వలి,జిల్లా కమిటీ కార్యనిర్వాహన కార్యదర్శి ఎస్ ఆనంద్ గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి ఎం. ఖాజా హుస్సేన్,జిల్లా కార్యదర్శి జీవిత కమనిహల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి 2019 తెలు గుదేశం పార్టీ ఓటమి తర్వాత కార్యక ర్తలు,నాయకుల కృషివల్లే టిడిపి పార్టీ నేడు అధికారంలో ఉంది.బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పార్టీ ఆదేశించి నప్పుడు పార్టీకి అ ఒడగా కార్యకర్తలు, నాయకులు నిలబడ్డారని, క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ, కష్టపడిన కార్యకర్తలను సైతం పదవులు అందించి ప్రోత్సహించే పార్టీ తెలుగుదేశం పార్టీ ఈరోజు ఈ ప్రమాణ స్వీకారాని కి ఇంత పెద్ద ఎత్తున విచ్చేసిన సీనియర్ నాయకులకు టిడిపి సోదరులకు నా కృతజ్ఞతలు. ఇలాంటి ఐక్యతతోనే స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలను గెలుపొంది, జిల్లా చైర్మన్ పదవి

## ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆనందం భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్

### ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా





**కాకినాడ జిల్లా డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** యేసుక్రీస్తు బోధించిన బోధనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు లో హెూప్ చర్చ్ లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పొరుగువాని పట్ల కరుణ దయ ప్రేమ కలిగి ఉండాలని ఆయన బోధించడమే కాకుండా యేసుప్రభు వారు ఆచరించి చూపారని అన్నారు. ప్రపంచమంతా ఎంతో సంబరంగా ఘనంగా జరుపుకునే ఏకైక పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు ఆమె. ఇది ఏ ఒక్క మతము, వర్గము, జనానికో పరిమితం కాదన్నారు. హెూప్ చర్చ్ అధినేతలు. బిషప్ డాక్టర్.ఇమ్మానియేలు మాస. షారోన్ మాస. బిషప్. జాన్ మాస . ఎమ్మెల్యే సత్యప్రభ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ బహుమతులను సంఘస్తులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో. ఖాదీ బోర్డు పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్. కొమ్ముల కన్నబాబు. సీ.బీ.న్. కోఆర్డినేట్ యాళ్ళ జగదీశ్. మాజీ సర్పంచ్ లు. యాళ్ళ విశ్వేశ్వరరావు. మురా సత్యనారాయణ వరప్రసాద్ .ఎంపీటీసీ. శెట్టి బత్తుల వీరబాబు. కూటమి నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మంచి పెంపకమే పిల్లలకు వరం

### అమ్మే ఆది గురువు కావాలి


### -ఇల్లు వికాస క్షేత్రంగా మారాలి:జయన్న



**గుంతకల్లు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** పిల్లల భవిష్యత్తు పాఠశాలల్లో కాదు, ఇంటి గడప దగ్గరే రూపుదిద్దుకుంటుంది. చదువు పుస్తకాల ద్వారా వస్తే, జీవన విలువలు పెంపకం ద్వారా వస్తాయి. అందుకే మంచి పెంపకమే పిల్లలకు వరం అని పెద్దలు అన్నారు. పిల్లల జీవితంలో మొదటి పాఠాలు చెప్పేది అమ్మే మాట నేర్పేది అమ్మ, నడక నేర్పేది అమ్మ, భావోద్వేగాలు అర్థం చేయించేది అమ్మ. అందుకే అమ్మే ఆది గురువు. అమ్మ ప్రేమలోనే పిల్లలకు మానవ త్వం అచ్చుది ద్దుకుంటుంది. అమ్మ చూపించే సహనం, క్రమశిక్షణ, మాట తీరు పిల్లల వ్యక్తిత్వానికి పునాదులు వేస్తాయని వైయస్ ఈఎస్ కంప్యూటర్ శిక్షణ డైరెక్టర్ జయన్న అన్నారు.ఈ రోజుల్లో చాలామంది తల్లిదండ్రులు పిల్లల చదువుపైనే దృష్టి పెడు తున్నారు. మార్కులు, ర్యాంకులు, పోటీ పరీక్షలే లక్ష్యంగా మారుతున్నాయి. కానీ మంచి మనిషిగా ఎదగడం మరచి పోతున్నారు. నిజాయితీ, కష్టపడే స్వభావం, ఇతరులను గౌరవించే మనస్త త్వం, బాధ్యతాయుతమైన ఆలోచన ౨ ఇవన్నీ ఇంట్లోనే నేర్చుకోవాలి.అందుకే ఇల్లు వికాస క్షేత్రంగా మారాలి. ఇంట్లో పిల్లలు చూసేది, వినేది, అనుభవించేదే వారి ప్రపంచం అవుతుంది. తల్లిదండ్రుల మధ్య గౌరవం ఉంటే పిల్లలు గౌరవాన్ని నేర్చుకుంటారు. ఇంట్లో మాటలే ఆయుధాలైతే, బయట కూడా అదే అలవాటు అవుతుంది. తల్లిదండ్రుల ప్రవర్తనే పిల్లలకి జీవన పాఠం. పిల్లలతో సమయం గడపడం, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం, తప్పు చేసినప్పుడు ప్రేమతో దిద్దడం ౨ ఇవే నిజమైన పెంపకం. మొబైల్ చేతిలో పెట్టి మౌనంగా ఉంచడం కాదు,మనసుకు దగ్గరగా మాట్లాడటమే అసలైన సంరక్షణ.సంస్కారం వారసత్వంగా రాదు,అది రోజూ నాటే విత్తనం. ఆ విత్తనం ఇంట్లోనే పడాలి.తల్లి ప్రేమ, తండ్రి మార్గదర్శనం, కుటుంబ వాతావరణం కలిసి పిల్లలలో విలువలను పెంచా లి. చివరగా చెప్పాలంటే ౚమంచి స్కూల్ పిల్లలకు చదువు ఇస్తుంది,మంచి ఇల్లు పిల్లలకు జీవితం ఇస్తుంది.పిల్లలను గొప్ప ఉద్యోగస్తులు గా మాత్రమే కాదు, గొప్ప మనుషులుగా తీర్చిదిద్దే బాధ్యత మన అందరిదీ.అది మంచి పెంపకంతోనే సాధ్యం అని జయన్న తెలిపారు.

## దర్జాలేని దర్జీ జీవితం...

### రెడీమేడ్ రాకతో...ఆన్లైన్ ఎఫెక్ట్...



**వి.ఆర్.పురం,డిసెంబర్26(ప్రజా జ్యోతి) :** గత 30 సంత్సరాలు, వెనుకకువెళ్తే దర్జీ (టైలర్) జీవితందర్జాగా ఉండేది. పండుగలు వచ్చాయంటే బట్టల షాపులకు గిరాకీ ఏలా ఐతే ఉందో? అంతకు రెండింతలు దర్జీ (టైలర్) వృత్తి అద్భుతంగా ఉండేది.ౚ ఓడీమేడ్ వచ్చి దర్జీకి(టైలర్)పని లేకుండా పోయింది. రెడీ మేడ్ వైపుజనం వెళ్లడం మొదలెట్టారు. మాల్స్ వైపు వ్యాపారాలు పెరిగాయి.ప్రస్తుతం ఆన్లైన్లో వ్యాపారం బాగా పెరిగింది.దర్జీ మాత్రం తన వృత్తికి ఎప్పటిలానే జీవితాన్ని నెట్టుకుంటూ వస్తున్నారు.బట్టల షాపుల వ్యాపారం పెద్ద,పెద్ద,మాల్స్ వైపు వెళ్ళడంతో దర్జీకి(టైలర్)కష్టాలు మరింత పెరిగాయి.ఆన్లైన్లో వ్యాపారం కారణంగా ప్రస్తుతం దర్జీ (టైలర్)పరిస్థితి దారుణంగా ఉంది. ఏది!ఏమైనా దర్జీ(టైలర్)మాత్రం ఎక్కడా తగ్గలేదు.గ్రామాల్లో,ఆర్థిక పరమైనపరిస్థి తులను ఎదుర్కొంటూ!అదే దర్జీ(టైలర్)వృత్తిని కొనసాగిస్తూ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో 10,000/వేల రూపాయలు ఇచ్చారని ప్రస్తుతం ఈప్ర భుత్వంలో కూటమి ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయం తీసుకోలేదని,దర్జీలు వాపోతు న్నారు.ఏది ఏమైనా మళ్లీ దర్జీలకు పూర్వ వైభవం రావాలని కోరుకుందాం!...

# పేదలు,కార్మికులు, రైతుల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాటం

### పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్



**గుంతకల్లు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** పేదలు,కార్మికులు, రైతుల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాటం:సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్ పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 101 వ ఆవిరావే దినోత్సవా న్ని ఎన్. కొట్టాల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా సిపిఐ పార్టీ ఎర్రజెండాను సీనియర్ కామ్రేడ్ ఉమర్ భాష ఆవిష్కరించారు. కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజాస్వామ్య హక్కుల సాధన వరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం సీపీఐ నిరంత రం పోరాటం చేస్తోందని తెలిపారు. శతాబ్దకాల పోరాట చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చా రు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై మరింత చురు కుగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతి రేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.కార్యక్రమం అనంతరం నాయకులు ఎర్రజెండాకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యుడు సయ్యద్ భాష, సిపిఐ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహెూన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.డిసెంబర్ 26.:** పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా శుక్రవారం పాలకొల్లు మారుతి థియేటర్ సెంటర్లో జరిగిన కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు రంగా విగ్రహానికి పూ లమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటికీ అందరి మనస్సులో ఉన్న వంగవీటి చిరస్మరనీ యుడన్నారు. జనసేన నాయకులు మండెల రజనీ ,వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు నియోజకవర్గ వైసిపి కల్చరల్ విభాగం అద్యక్షులు గోనబోయిన దుర్గారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్"అండ్"ఆర్ అర్హుల జాబితా అన్నీ సంబంధిత కార్యాలయాల్లో...

### అసిస్టెంట్ కలెక్టర్ సాహీత్...





R&R Draft Publication Villages of VRPuram Mandal

| S. No | Panchayat Name | Village Name | PDF Nos |
|---|---|---|---|
| 1 | Waddigudem | Waddigudem | 589 |
| 2 | | VR Puram | 1081 |
| 3 | | Dharmathallagudem | 167 |
| 4 | Ramavaram | Ramavaram | 115 |
| 5 | | Ramavarampadu | 175 |
| 6 | | Choppali | 216 |
| 7 | | Koppali | 72 |
| 8 | | Somulagudem | 130 |
| 9 | | Sabarirayigudem | 132 |
| 10 | | AV Gudem | 189 |
| 11 | Rajupeta | Rajupeta | 22 |
| 12 | | Rajupeta Colony | 535 |
| 13 | Chinamattapalli | Chintaregupalli | 330 |
| 14 | | Prathipaka | 133 |
| 15 | | Gundugudem | 174 |
| 16 | | Kannaigudem | 57 |
| Total | | | 4117 |

**వి.ఆర్.పురం,డిసెంబర్26 (ప్రజా జ్యోతి):** వరరామచంద్రాపురం, మండలానికి సంబంధించి ఆర్.&ఆర్ అర్హుల జాబితా వరరా మ చంద్రాపురం మండలంలో! సం బం ధిత అన్నీ కార్యాల యాల్లో పెట్టడం జరుగుతుం దని, అసిస్టెంట్ కలెక్టర్ సాహీత్ తెలిపారు.శుక్రవారం తహశీల్దార్ సరస్వతీ,కలిసివ రరామ చంద్రా పురంలో, ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందరరేగా మాట్లాడుతూ, పైనతెలిపిన గ్రామాలవారిగా ఆర్&ఆర్ అర్హుల జాబితాలను సంబంధిత గ్రామ సచివాలయంలో,తహసీల్దారు, కార్యాలయంలో, వరరామచంద్రాపురం, నోటీసుబోర్డునందు, ఏర్పాటు చేశామని వివరించారు.మండల అభివృద్ధిఅధికారి కార్యాల యం,వరరామచంద్రాపురంలో నోటీసుబోర్డునందు ప్రచురించబడుతుందని,తెలిపారు. అర్హు లు అయిఉండి సదరుజాబితాలలో పేర్లురాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.మిగిలిన పి.డి.ఎఫ్,లకు విచారణ అనంతరం అనుబంధ అర్హుల జాబితా లను మరల ప్రచురించ బడుతుందని,సూచించారు.సదరు జాబితా విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని,చెప్పారు.

# ఎలక్ట్రిక్ లోకో షెడ్‌ను సవివరంగా తనిఖీ చేసిన డిఆర్ఎం చంద్ర శేఖర్ గుప్తా



**గుంతకల్లు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఇతర శాఖాధికారులతో కలిసి శుక్రవారం గుంతకల్లు డీజిల్ ఎలక్ట్రిక్ లోకో షెడ్‌ను సవివరంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులు మరియు ఇన్‌చార్జ్ సూపర్ వైజర్లతో పనితీరు సమీక్ష సమావేశం నిర్వహించి, లోకో షెడ్‌లో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, ముఖ్య పనితీరు సూచికలు )ను సమీ క్షించారు.ల్లో వచ్చిన మెరుగుదలపై అధికారులను అభినందించిన ఆయన, భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ఈ లోకో షెడ్‌ను ఉత్తమతకు ప్రతీకగానిలపడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# వందేళ్ల పోరుబాట..సీపీఐ శతాబ్ది వేడుకల ఘనత!

### లక్ష్మీపురంలో ఘనంగా సీపీఐ శతాబ్ది వేడుకలు

### ఎర్రజెండా నీడన కదం తొక్కిన శ్రేణులు



**ఎటపాక,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో శతాబ్ది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.1925లో ఆవిర్భవించిన పార్టీ నేటికి వంద వసంతాలు పూర్తి చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ పార్టీ ఎర్రజెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు."కాన్పూర్ గడ్డపై పుట్టిన పోరాట స్ఫూర్తి" ..కార్యక్రమంలో సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్ వేదికగా సీపీఐ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఆనాటి నుంచి నేటి వరకు పీడిత ప్రజల గొంతుకగా పార్టీ నిలిచిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం రాజీలేని పోరాటాలు చేసిందని నాయకులు స్పష్టం చేశారు.పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలను నిర్మించి, పాలకుల మెడలు వంచిన చరిత్ర సీపీఐకి ఉందని గుర్తుచేశారు."దోపిడీ వ్యవస్థపై ఎర్రదండు తిరుగుబాటు"..నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో సీపీఐ కీలక భూమిక పోషించిందని కందుకూరి సుధీర్ పేర్కొన్నారు. వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీ నుంచి సామాన్యులకు విముక్తి కలిగించడం లో ఎర్రజెండా అండగా నిలిచిందని ఆయన వివరించారు. వందేళ్ల ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎదురైన ఒడిదుడుకులను తట్టుకుని, నేటికీ శ్రమజీవుల పక్షాన నిలబడటమే పార్టీ గొప్పతనమని నాయకులు అన్నారు.రాబోయే కాలంలో కూడా ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ వేడుకల్లో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే మోబిన్, వరద బ్రహ్మం, సవలం శ్రీకాంత్, కుర్సం ముత్తు, వాసం వెంకట్రావు, నాగేష్, రామకృష్ణ, రంజిత్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో లక్ష్మీపు రం గ్రామం ఎర్రజెండాలతో నిండిపోయింది.

# ముక్కోటి ఏకాదశిరోజు...శ్రీసీతారాముల దర్శనం...

### భక్తులకు పుణ్యదినం...

### సర్పంచ్ పులి సంతోష్ కుమార్...





**వి.ఆర్.పురం,డిసెంబర్ 26(ప్రజా జ్యోతి) :** ముక్కోటి ఏకాదశి రోజు శ్రీరామగిరి గ్రామంలో కొలువైఉన్న,శ్రీ సుందరసీతారాములస్వామి,దర్శనం చేసుకోవాలని సంత్సరానికి ఒక్కసారి తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొని పునీతులు కావా లని, శ్రీరామగిరి,సర్పంచ్ పులి సంతోష్ కుమార్,భక్తులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం శ్రీసుందర సీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారి తెప్పోత్సవం, కార్యక్రమాల్లో భాగంగా!శ్రీరామగిరి గ్రామంలోని గోదావరి ఒడ్డున మెట్లు పూడికతీత,పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని వివరించారు. మెట్లకు ఇరువైపులా ఉన్న చెట్లపొదలను, క్లీనింగ్ చేయించడం జరిగిందని చెప్పారు.ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా! ఉండాలని సర్పంచ్ సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు.భక్తులు అధిక సంఖ్యలో,పాల్గొని ముక్కోటి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు.సంత్సరానికి ఒకసారి సీతారాముల దర్శనం చేసుకుంటే కష్టాలుతొలిగి ఆర్థి కాబివృద్ధి సాధించి కుటుంబంలో ఆనందాలు వెల్లువిరు స్తాయని, సూచించారు. శ్రీసీతారాముల దర్శనం అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన తెలిపారు. శ్రీసీతారాముల దర్శనం చేసు కొని,భక్తుల కుటుంబాల్లో సంతోషాలు వెల్లువిరియాలని ఆయ న కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిచల దుర్గారావు,మాజీ ఉప సర్పంచ్ గుండెపూడి లక్ష్మణరావు, పోడియం శ్రీరామ్మూర్తి,కమ్మచిచ్చు సత్యనారాయణ(సత్తిబాబు) తదితరులు పాల్గొన్నారు.

# అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పిడి యాక్ట్ ఉపసంహరించాలి

### వెంటనే విడుదల చేయాలి : సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్




**డోన్ ప్రజా జ్యోతి :** రైతు నాయకులు, సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు యం.అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించాలని, ఆయనను వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, చిన్న రహిమాన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి లు డిమాండ్ చేశారు.శుక్రవారంనాడు సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం, ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న అప్పల రాజు ని చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నము.ఫార్మా లాబీ, కార్పొరేట్లు కొమ్ముగాసి, వారిని సంత ృప్తిపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకుపాల్పడుతోంది.ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 2013 మే నెలలో నమోద్కెన వాటి మొదలు తాజాగా రాజయ్యపేట బల్క్‌డ్రగ్ పార్క్ కేసు 10.12.2025 వరకు మొత్తం 19 కేసుల్లో ప్రభుత్వం అప్పలరాజును నిందితునిగా పేర్కొంది. కానీ ఆ 19 కేసుల్లో రెండింటిలో కోర్టులు నిర్దోషిగా తేల్చగా 12 కేసులు మూసివేయబడ్డాయి. ఒకకేసు సివిల్ వివాదంగా ఖరారు చేయగా మరో నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. ఇందులో 151 సెక్షన్ కేసులే ఎక్కువ.కాబట్టిఅప్పలరాజును నిర్బంధించాలన్న దురుద్దేశంతో నమోదు చేసిన అక్రమ పిడి యాక్ట్ కేసు అని స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు, అందునా అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీనవర్గాల వారికోసం, అలాగే వ ృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, ఇతర వ ృత్తిదార్ల ప్రయోజనాలు కాపా డడానికి అప్పలరాజు ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. వాటికి నాయకత్వం వహిస్తున్నారు. తప్ప స్వంత ప్రయోజనాలకోసం కాదు. ప్రజల, ప్రభుత్వ ఆస్థుల్ని కాపాడే ధ్యేయంతో ప్రజల్ని కదిలించి ఉద్యమాలు నడుపుతున్నందుకే ప్రభుత్వం ఆయనపై కక్షకట్టింది. పిడి చట్టం నోటీసులో పేర్కొన్నట్టు అప్పలరాజు భూకబ్జా దారు కాదు. కార్పొరేట్ల లాభాలకోసం సముద్రతీరాన్ని, పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టి రాజ్యాంగం, చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలను సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఏ రకంగాను ఎవరిపైనా గూండా గిరి చేయలేదు. ఈ కేసులు పరిశీలిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, ఆ తరువాత టిడిపి, వైసిపి, ఇప్పుడు టిడిపి కూటమి ఇలా ఏ పార్టీ అధికారంలో ఉన్నా అప్పలరాజు స్థానిక ప్రాజెక్టు బాధితుల పక్షాన నిలబడ్డారని, పాలన చేస్తున్నవారు. కార్పొరేట్ సేవలోనే తరిస్తున్నారని విదితమవుతుంది. గంజాయి, ఎర్రచందనం రేపిస్టులు, హ్యూమన్ ట్రాఫికింగ్ చేసేవారిని వదిలి నిజా యితీలో నిస్వార్థంగా ప్రజలకోసం పోరాడుతున్న అప్పల రాజుపై పిడి యాక్ట్ ప్రయోగించడం ప్రభుత్వ న్కెజాన్ని తెలియ జేస్తున్నది. విశాఖలో సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్టు చేయడం దాన్ని మరింత రుజువు చేస్తున్నది.తాజాగా సుప్రీం కోర్టు తెలంగాణాలో చట్టవిరుద్ధంగా పిడియాక్టు అనేకమందిపై ప్రయోగించడాన్ని తప్పుబట్టిందని ప్రభుత్వం గుర్తించాలి. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూసేకరణకు అడ్డుపడేవారిపై పిడియాక్టు ప్రయోగించమని ఆర్డరు జారీ చేశారు. ఆ స్ఫూర్తితోనే కలెక్టర్ కనీసం ఆయనపై ఇప్పటి వరకున్న నేర చరిత్రను కూడా చదవకుండానే సంతకం పెట్టి ఆర్డర్ జారీ చేసినట్లు కనిపిస్తున్నది.ప్రజలకోసం పనిచేస్తున్న అప్పలరాజుపై చట్టవిరుద్ధంగా బనాయించిన అక్రమ పిడి యాక్ట్ కేసును ఉపసంహరించి, వెంటనే విడుదల చేయాలి. ప్రజాతంత్ర వాదులు, వామపక్ష, లౌకిక పార్టీలు, సంఘాలు ప్రభుత్వ చర్యను ఖండిరచాలని, పిడి యాక్టు కేసును ఉపసంహరించేలా ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న అక్రమ కేసుల తాటాకు చప్పులకు సిపిఎం పార్టీ,రైతు సంఘాలు నాయకులు భయపడని గుర్తించి ఇప్పటికైనా అక్రమంగా బలాయించిన పీడీ యాక్ట్ ను రద్దుచేసి బేసరత్తుగా అప్పలరాజు ని విడుదల చేయకపోతే రాబోవు రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రస్తుత ఎమ్మెల్యే హెూం మంత్రి కి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో సుదరయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

# ఆత్మకూరులో శబ్ద కాలుష్యం కలిగించే స్కూటర్ సైలెన్సర్ల పని పట్టిన సీఐ గంగాధర్







**ఆత్మకూరు డిసెంబర్ 26,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శబ్ద కాలుష్యం కలిగిస్తూ పెద్ద శబ్దం చేసి ప్రయాణించే స్కూటర్ల సైలెన్సర్లను వాహనాల నుండి తొలగించిన సీఐ గంగాధర్.. ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో వాహన తనిఖీలు నిర్వహించారు. భారీ శబ్దం వచ్చేలా వాహనాలకు సైలెన్సులు ఏర్పాటు చేసుకొని ప్రయాణిస్తున్న స్కూటర్లను ఆపి సైలెన్సర్లను తొలగించారు. వాహనలకు జరిమానా విధించారు.అనంతరం సిఐ గంగాధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వెజండ్ల ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్పి కే.వేణుగోపాల్ సూచనలతో నేడు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించామని తెలిపారు.శబ్దకాలుష్యం కలిగించే వాహనాలను, హెల్మెట్ ధరించని వాహనదారులను, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిపై జరిమానాలు విధించినట్లు తెలిపారు.. భారీ శబ్దం చేస్తూ ప్రయాణించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తొలగించి మరోసారి ఇలా ఏర్పాటు చేయకూడదంటూ సూచించామని తెలిపారు.. అలాగే ద్విచక్ర వాహనదారులకు సూచనలు చేస్తూ మీ వాహనాలకు భారీ శబ్దం కలిగించే సైలెన్సర్లు ఏర్పాటు చేసుకోవద్దని అలా ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని అలాగే పట్టణంలో వాహనాలను వేగంగా నడపవద్దని వాహనదారులకు సూచించారు.

# మనువాదుల నుండి లౌకిక దేశాన్ని రక్షించాలి

### కార్మిక,కర్షక హక్కులను కాపాడుకుందాం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్

## గుంతకల్లులో ఘనంగా సిపిఐ 101 వ ఆవిరావే దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని 101 వ ఆవిరావే దినోత్సవా న్ని శుక్రవారం గుంతకల్లు సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందఠరేగా రాజేష్ గౌడ్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో సిపిఐ పార్టీని స్థాపించడం జరిగింది. అప్పటికే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొం టున్న కమ్యూనిస్టు గ్రూపులు ఒక్క తాటిపైకి వచ్చి దేశానికి సంపూర? స్వాతంత్ర్యం కావాల ని సిపిఐ పార్టీగా కొనసాగించా రన్నారు,100 సంవత్సరాలల్లో అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు కూడు,గూడు అనే నినాదంతో ఎన్నో పోరా టాలు నిర్వహించిందన్నారు, దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ వారి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన జరుగుతోందన్నారు, దేశంలో మతాలు,కులాలు మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొంద డమే వారి విధాన మన్నారు, ఇప్పటికే కార్మికుల, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభు త్వ పాలన సాగు తోందన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవే టీకరణ చేస్తూ కార్పొరేట్ కంపె నీలకు దారాద త్తం చేయ డా నికి అన్ని ప్రయ త్నాలు చేసు న్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తా సు పలు కుతోందన్నారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభు త్వం ఇప్పటికే ఎన్నికల హామీలను విస్మరిం చిందన్నారు, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాల కు సిపిఐ సిద్ధమవుతోందన్నా రు.ఈ కార్యక్రమంలో హామిలీ యూని యన్ జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రజానా ట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయ ప్ప, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, సీపీఐ రూరర్ కార్యదర్శి రాముర ాయల్, సహాయ కార్యదర్శి రామాం జనే యులు యా దవ్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శి లు సురేష్, ఈశ్వరయ్య, సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర, దాసరి సిన, చిదంబ రం, వాసు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి పుల్ల య్య, ఏఐటియుసి హమాలి నాయకులు నాగన్న, రామాంజ నే యులు, లింగన్న, శంకరప్ప, కత్తి సిన, రమేష్, మహిళా సమై క్య సీనియర్ నాయకురాలు అనంతమ్మ సిపిఐ మాజీ కౌన్సిలర్ రమాదేవి గురుస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.




# మైలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజా నాయకుడు వసంత కృష్ణప్రసాద్..!!

### -పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం..!!

### -అభివృద్ధిని చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో ఎమ్మెల్యే వసంత పై తప్పుడు ప్రచారాలు...!!

### -నియోజవర్గంలో ప్రతిపక్ష పాత్ర నీల్...!!!

### -అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే వసంత...!!!










**జి.కొండూరు:( డిసెంబర్ 26, ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష? ప్రసాద్ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన నాయకుడే...!!ఆయన మొదటి నుంచి అగర్భ శ్రీమంతుడు అని చెప్పవచ్చు.ఆయన మొదటి నుంచి వ్యాపారంగానికి ప్రాధాన్య ఇస్తూ...రియల్ ఎస్టేట్ రంగంలో కోట్లాది రూపాయలు సంపాదించారని అనడంలో అతియోశక్తి కాదు.ఒకవైపు వ్యాపార రంగం చూసుకుం టూనే... మరొకవైపు తన తండ్రి మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ... ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చారు. మొదటి ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ అధైర్య పడకుండా ప్రజలకు ఏదో చేయాలని తలంపుతో 2019 సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందారు.ఆ తరుణంలో నియోజకవర్గ అభివృద్ధికి వసంత తన వంతు కృషి చేస్తూనే....నియోజవర్గ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయడం లేదని,తలంపుతో... ప్రజల కు సేవ చేయాలనే తన ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు.ఆ తర్వాత 2024 సంవత్సరం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఇదే మైలవరం నియోజకవర్గం నుంచి 40 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొందారు.గడిచిన ఈ రెండు సంవత్సరం కాలంలో ఎమ్మెల్యే వసంత వెంకటకృష? ప్రసాదు మైలవరం నియో జకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం ప్రజల మనిషిగా,ప్రజా నాయకుడిగా వసంత కృషి చేస్తున్నారు.ఇరువురు ఎమ్మెల్యే వసంత చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు ప్రతిపక్ష పార్టీ చెందిన చోటా నాయకులు సోషల్ మీడియా లో వసంత పై తప్పుడు ప్రచా రం చేయిస్తూ ఉండటం పరి పాటిగా మారింది.అసలు మై లవరం నియోజకవర్గంలో ప్ర తిపక్ష పార్టీ పాత్ర పోషించే నాయకుడే ప్రజలకు... కార్య కర్తలకు కనిపించడం లేదు. ఒకవేళ అధికార పార్టీ ఏదైనా తప్పులు చేస్తే,మాట్లాడే నాయకుడు లేకపోవడం విశేషం...!! నియోజవర్గంలో గడి చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా వసంత మైలవరం పార్టీ కార్యాలయమును అలాగే గొల్లపూడి పార్టీ కార్యాలయమును,ఐతవరంలోనూ నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పలువులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అలాగే ఇప్పటికే ఎమ్మెల్యే వసంత నియోజకవర్గంలో పలు మండలాల్లో ప్రధాన రహదారులు నిర్మాణంకు అలాగే గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంకు వంతెన చప్టా నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. అలాగే కొన్ని అభివృద్ధి పనులు పూర్తికాక, కొన్ని పనులు చివరి దశలో ఉన్నాయి.అలాగే ఇంకా నిర్మాణం చేయవలసిన రహదారులు,వంతెన నిర్మాణం పనులు కోసం ప్రతిపా దనలు పంపడం జరిగింది.కానీ ఈ అభివృద్ధి పనులు ప్రతిపక్ష పార్టీ నాయకులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్యే వసంత అభివృద్ధికి కృషి చేస్తూనే...ప్రజా సమస్యల పరిష్కారం కోసం,సంక్షేమం కోసం పనిచేస్తూ..... ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. ప్రతి నెల ఒకటో వ తేదీన పెన్షన్లు అందరికీ అందించే విధానంలో... అలాగే సబ్సిడీ ద్వారా గ్యాస్ బండలు అలాగే ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు స్వేఛగా ప్రయాణం చేసేటందుకు,అలాగే వాహన మిత్ర ద్వారా ఆటో డ్రైవర్ల ఖాతాలో పదివేల రూపాయలు డబ్బులు పడేటందుకు ఎమ్మెల్యే కృచేశారు.అలాగే అనారోగ్య బాధితులకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు ఎల్ఓసిలు అం దించే విధానంలో...విద్యార్థినీ...విద్యార్థులకు తల్లి దీవెన పథకం ద్వారా తల్లిదండ్రులు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా,ఇలా అనేక సంక్షేమ పథకాలకు నియోజవర్గ ప్రజ లకు అందే విధంగా...ఎమ్మెల్యే వసంత కృషి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అలాగే విద్యార్థిని...విద్యార్థులకు మంచి చదువుతోపాటు మంచి ఆహారం అందించాలనే దృక్పథంతో.. ప్రభుత్వ పాఠశాలను, గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వసంత తనిఖీలు చేస్తూ.... విద్యార్థులకు భరోసాగా వసంత కృష? ప్రసాద్ నిలిచారని అనడంలో సందేహం లేదు.. అలాగే నియోజవర్గంలో రైతాంగానికి సకాలంలో సమృద్ధిగా యూరియా,ఎరువులు పంపిణీ చేయడమే కాకుండా, రైతుల గిట్టుబాటుల ధరల కోసం అలాగే రైతుల పండించిన ధాన్యం ను తడిచిన వరి ధాన్యం ను,పత్తిని కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు అన్నదండగా నిలిచిన నాయకుడు ఎమ్మెల్యే వసంతగా చెప్పవచ్చు.అలాగే రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారని చెప్పవచ్చు. అలాగే నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గ్రామ కమిటీలను, మండల కమిటీలను,బూతు కన్వీనర్లను ఏర్పాటు చేయడమే కాకుండా.... పార్టీ బలోపేతానికి, పార్టీ కేడర్ ని సంసిద్ధం చేసి టిడిపి నాయకులకు నామినేటెడ్ పోస్టులను ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే వసంత వెంకటకృష? ప్రసాద్ కే దక్కుతుం ది. ఇలా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న తరుణంలో నియోజవర్గంలో కొందరు ఎమ్మెల్యే వసంత కృష? ప్రసాద్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక....దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని,లేకపోతే నియోజవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.

బి.నాగేశ్వరరావు సినియర్ జర్నలిస్ట్.

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

### తెలుగుదేశంపార్టీనాయకులు

**వి.ఆర్.పురం,డిసెంబర్26(ప్రజా జ్యోతి):** నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా,ముందుకు సాగుతున్న,రంపచోడవరం, నియోజకవర్గ శాసన సభ్యురాలుపై అసత్య ఆరోపణలు మాను కోవాలని లేకుంటే చూస్తూ ఊరుకునేదిలేదని మండల తెలుగు దేశం పార్టీనాయకులు హెచ్చరించారు.శుక్రవారం వరరా మచంద్రాపురం,మండలంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మాజీ శాసన సభ్యురాలు, ఉమ్మడి గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ,శాసన సభ్యురాలుపై చేసిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండి చారు.శాసన సభ్యురాలు గురించి మాట్లాడే ముందు ఆలో చించుకోవాలని సూచించారు.మీడియా సమావేశం ఏర్పాటు చేసి శాసన సభ్యురాలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని,




మీరుగత ప్రభుత్వంలో శంకు స్థాపనలు చేసిన రోడ్లకు ఇంత వరకు ఒక్కటి కూడా మం జూరు కాలేదన్నారు. శంకు స్థాప నలకే పరిమితమ య్యా యి.అంతేతప్ప వాటిగురించి మా ట్లాడే నాధుడు లేరన్నారు. మీరువదిలేసిన వాటిని మంజూ రిచేసి పనులు ముందుకు సా గుతున్నాయని,కళ్ళుండి చూడలేరాని వారు ప్రశ్నిం చారు.నియోజకవర్గ అభివృద్ధిని విజయం సా ధించిన 20 నెలల్లో అభివృద్ధిపథంలో ముందుకు దూసుకెళ్తుందంటే నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి,గణతేనని వారన్నారు.అభివృద్ధినిచూసి ఓర్వలేకే తప్పుడు మాటలు,తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.శాసన సభ్యురాలుపై,తప్పుడు ప్రచారం చేస్తే, ఇకపై సహించేదిలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీమాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు జడ్పీ.టి.సి వాళ్ల రంగా రెడ్డి,మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, బీరక ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ,చంద్ర శేఖర్, ఎమ్మార్.పి.ఎస్నాయకులు బింగి విషు? మూర్తి, వెంకన్న, భాను, రాజు,అచ్చిరాజు,పులి సాహెబ్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు



**తుగ్గలి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** తుగ్గిలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామము పెండేకల్ ఆర్ఎస్ రామకొండ గ్రామము సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ భారతదేశంలో 1925 ఆవిరవేంచి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరేసులు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ అని అన్నారు. తుగ్గలి మండలం కార్యదర్శి సుల్తాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ కు మాత్రమే దక్కుతుందని ఆయన అన్నారు.రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఉమాపతి ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ జండాలను ఆవిష్కరించడం జరిగింది . అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కి గిడ్డయ్య గారికి సన్మానం చేయడమైనది మరియు మూడు గ్రామాలలోని సిపిఐ సీనియర్ నాయకులకు సన్మానం చేయడం జరిగినది గ్రామాల సీనియర్ నాయకులు రాంపల్లి టైలర్ లాల్ అన్న చాకలి లాలప్ప పెండేకల్ ఆర్ఎస్ హెూటల్ వీరారెడ్డి ఉమాపతి రామ్ కొండ గ్రామం మాజీ సర్పంచ్ పద్మావతమ్మ కుడుముల రాముడు గోపాల్ మీసాల పెద్దయ్య మరియు రామ్ కొండ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు మంగళ పుల్లన్న గారి భార్య ఈ కార్యక్రమానికి తుగ్గలి మండలం సహాయ కార్యదర్శి సూరారెడ్డి రాంపల్లి గ్రామం కార్యదర్శి రంగుడు పెండేకల్ గ్రామం కార్యదర్శి మావుపిరా రామ్ కొండ గ్రామం కార్యదర్శి మద్దిలేటి వినోదు ప్రతాపు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది

## విజయమ్మ, రితేష్ రెడ్డి,లను కలిసిన ఏ.పి.యం.యఫ్ నూతన కార్యవర్గం



**బద్వేల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏ.పి.యం.యఫ్) బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల క్రిష? కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి,బొజ్జ రోశన్న లను నూతన కార్యవర్గం కలసి సన్మానించారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తనవంతు కూడా జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.అనంతరం ఏ.పి.యం.యఫ్ కార్యవర్గం ఆర్డీవో చంద్రమోహన్, బద్వేల్ ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్ రాజు లను కలసి సన్మానించడం జరిగింది.టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు బొజ్జ రోశన్న, ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజులు ఏ.పీ.ఎం.యఫ్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గా ఎన్నికైన ఆవుల కృష? కిషోర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ నియోజకవర్గ ఏ.పి.యం.యఫ్ ఉపాధ్యక్షులు దేవి రెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రఘు రాములు,ట్రెజరర్ దేరంగుల నరసింహ, సహాయ కార్యదర్శి కిషోర్, కార్యవర్గ సభ్యులు రహీమ్, రాజారెడ్డి, రవి కుమార్, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ నిర్మాణానికి భూములు.




### జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు.

**ముత్తుకూరు ,డిసెంబర్ 26( ప్రజా జ్యోతి)** ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా హాస్పిటల్ నిర్మాణం జరిగే సందఠరేలో అవసరమైన భూమిని సేకరిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. శుక్రవారం ఆయన ఏపీ జెన్కో రోడ్ మార్గంలో ప్రభుత్వ భూమిని పరిశీలించారు. సుమారు ఎకరా 20 సెంట్లు భూమి అవసరమని అధికారులు చెప్పగా రెవిన్యూ రికార్డుల ప్రకారం జాయింట్ కలెక్టర్ చూశారు. సర్వే నెంబర్ 685/3 లో ఉన్న భూమిని అధికారులు చూపెట్టారు. కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధీర్, విఆర్ఓ నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేపట్టండి

**అధిక ధరలు, తూకాల్లో మోసాలు, ఆహారపదార్థాల నాణ్యత, వస్తుసేవలపై దృష్టిపెట్టాలి,,వినియోగదారుల సేవల్లో లోపం ఉంటే కేసులు నమోదు చేయండి..జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**



**డిసెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ లక్ష్యాలు, చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి బి.లీలారాణి సభ్యులకు వివరించారు. శాఖల వారీగా వినియోగదారుల పరిరక్షణకు చేపడుతున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరర్భంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలిలోని అధికారులందరూ ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. తూకాల్లో మోసాలు, పెట్రోలుబంకులు, గ్యాస్ ఏజెన్సీలు, షాపింగ్‌మాల్స్, సినిమాహాళ్లు, మెడికల్ షాపులు, చౌక ధరల దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో వినియోగదారులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సేవల్లో లోపం ఉన్నా, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. వినియోగదారుల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు విచారించి వెంటనే పరిష్కరించాలన్నారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలు ధరలు, ఆసుపత్రుల్లో చికిత్సల ధరల వివరాలు డిస్‌ప్లే చేయాలని, మందుల షాపుల్లో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల నెంబర్లు డిస్‌ప్లే చేయాలని కోరారు. చాలామంది వ్యాపారులు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. మినరల్ వాటర్‌ప్లాంట్లు నిబంధనలు పాటించడం లేదన్నారు. ఆసుపత్రుల్లో వినియోగదారుల హక్కులను తెలిపేలా డిస్‌ప్లే చేయాలని కోరారు. వీటిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ ఆయాశాఖల అధికారులకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్‌వో లీలారాణి, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, ఏఎస్‌వోలు లక్ష్మీనారాయణరెడ్డి, పుల్లయ్య, ఆర్‌టిసి మేనేజర్ రమేష్‌బాబు, ఫుడ్‌సేఫ్టీ, తూనికల కొలతలు, ట్రాన్స్‌పోర్టు అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతరకు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ):** పట్టణంలో జనవరి 5వ తేదీన నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతర సందరర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, మున్సిపల్, రెవెన్యూ (ఎంఆర్‌ఓ), పోలీస్, ఫైర్ %ఀ% సేఫ్టీ, విద్యుత్ శాఖ, ఆర్ %ఀ% బి, వైద్య శాఖ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందరర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు జాతరకు హాజరవుతారని,అందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పూర్తి భద్రతా చర్యలతో, శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో జాతరను నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా మైక్ %ఀ% సౌండ్ సిస్టమ్, వీధి దీపాల ఏర్పాటు, సీసీటీవీ కెమెరాలు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యక్ష ప్రసారానికి %ాజుణ% స్క్రీన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సు, తగిన పోలీస్ బలగాలు, అగ్నిమాపక భద్రత, అన్ని ప్రజా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు.

# ప్రజల పక్షాన పోరాటంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ



**రాయచోటి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతజయంతి ఉత్సవాల సందరర్భంగా ఈ రోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద ఘనంగా సిపిఐ పార్టీ జెండా ను సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఆవిష్కరించారు ఈ సందరర్భంగా మాట్లాడుతూ, 1925లో స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించింది. అనంతరం భూసంస్కరణలు, కార్మిక చట్టాలు, ప్రజాస్వామ్య హక్కులు, లౌకికత్వ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమించింది. ప్రజల పక్షాన నిలబడి త్యాగాలు చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు, నేటి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరిస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తోంది. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరల లేమి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి చర్యలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజా సమస్యలను విస్మరించి, సంక్షేమ హామీల అమలులో విఫలమవుతున్నాయని ఆరోపించింది. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సరైన చర్యలు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది.
ఈ శతజయంతి సందరర్భంగా సీపీఐ మరింత బలంగా ప్రజల మధ్యకు వెళ్లి, ప్రజా ఉద్యమాలను ఉధ ృతం చేసి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మ(్రి సుమిత్ర, పి కోటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, జె వెంకటేష్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, జగన్ బాబు, ఆంజనేయులు, ఓబులేసు, సురేంద్ర, హరినాథ నాయుడు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్‌బోర్డు స్థలంలో 15 కోట్ల రూపాయల సీఎస్సార్ నిధులతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం.

**డిసెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ స్కూల్ వక్ఫ్‌బోర్డు ఆధీనంలో మాత్రమే నడవబోతుంది. మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్ లు ఇంటర్నేషనల్ స్కూల్ రూపంలో ముస్లింలకు అమూల్యమైన బహుమతి ఇవ్వబోతున్నారు.వక్ఫ్ బోర్డు చరిత్రలో ఇప్పటి వరకు అబ్దుల్ అజీజ్ లాంటి చైర్మన్ రాలేదు, రాబోడు.ముస్లిం సామాజిక వర్గం తరపున మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్ కు ధన్యవాదాలు. టీడీపీ మైనార్టీ నేతలు.నెల్లూరు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గం అత్యంత పేదరికంలో ఉండి విద్యకు దూరమవుతున్న పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయి విద్య అందించేందుకు ముందుకు వచ్చిన అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అడిగిన వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించి అంతర్జాతీయ స్కూల్ నిర్మించేందుకు 15 కోట్లు సమీకరించేందుకు ముందుకు వచ్చిన నారాయణకు ధన్యవా దాలు తెలిపారు.నారాయణ, అజీజ్ కలిసి గతంలో బారాషహీద్ దర్గాను, పిఎన్ఎం జూనియర్ మహిళా కళాశాలను షాదిమంజిల్ ను అభివృద్ధి చేశారని, వీరు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆ 13 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డు దని వక్ఫ్ బోర్డు ఆధీనంలో మాత్రమే స్కూల్ ను నడపబోతున్నారని తెలిపారు.ఈ సందరర్భంగా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ...ముస్లిం సామాజిక వర్గానికి మంత్రి నారాయణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలిసి ఇంటర్నేషనల్ స్కూల్ రూపంలో ఒక అమూల్యమైన బహుమతిని ఇవ్వబోతున్నారని తెలిపారు.15 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు ఖర్చుపెట్టి సౌత్ ఇండియాలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి వక్ఫ్ బోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను నిర్మించబోతున్నారని తెలిపారు.ముస్లిం సామాజిక వర్గం తరపున మంత్రి నారాయణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరర్భంగా నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ...నెల్లూరు నగర కార్పొరేషన్ చరిత్రలో స్వర? అక్షరాలతో లిఖించబడే పేరు అబ్దుల్ అజీజ్ అని, కార్పొరేషన్ గా ఆయన పని చేసిన విధంగా మరే మేయర్ పనిచేయాలేరన్న విధంగా పనిచేశారని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబ్దుల్ సిస్టై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబె ట్టుకున్నారని వక్ఫ్ బోర్డు లో అనేక ప్రక్షాళనలు చేసి, సంస్కరణలు తీసుకొని వచ్చారని తెలిపారు. నెల్లూరులోని 13 ఎకరాల వర్క్ భూమిలో 5 ఎకరాలలో జామియా ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్మించబోతున్నారని 15 కోట్ల సిఎస్ఆర్ ఫండ్స్ ను సమకూర్చిన నారాయణ కు, ముస్లిం సామాజిక అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వక్ఫ్ బోర్డు చరిత్రలో ఇప్పటివరకు అబ్దుల్ అజీజ్ లాంటి చైర్మన్ రాలేదని, రాబోదని పేర్కొన్నారు.మీడియా సమావేశంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, జహీర్, ఇంతియాజ్, ఇక్బాల్, కాలేషా, పాషా మొహిద్దీన్, నౌషాద్, ఉస్మాన్, రఫీ, పాల్గొన్నారు.



# రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరుజిల్లాలోనే కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**డిసెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ముఖ్యమంత్రి గారికి, రెవెన్యూశాఖ మంత్రి గారికి, జిల్లా కలెక్టర్ గారికి నా తరఫున విజ్ఞప్తి నివేదికలను అందించాను.విభజన నోటిఫికేషన్‌కు సంబంధించి అభ్యంతరాలు తెలిపేందుకు నేడు ఆఖరి రోజు.రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రకు తమ వినతి పత్రాలను, అభ్యంతరాలను అందజేశారు. రాపూరు, వెంకట గిరి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేయడంతో ఆ ప్రాంతాల ప్రతినిధిగా, మంత్రిగా నెల్లూరు జిల్లా భవిష్యత్ కోసం ఈ విజ్ఞప్తిని ప్రభుత్వానికి విన్నవించాను. ఈ మూడు మండలాలను నెల్లూరుజిల్లాలోనే కొనసాగించాలని, అలాగే ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ముఖ్యమంత్రి గారికి విన్నవించాను.జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర గారికి కూడా నా విజ్ఞాపన పత్రాన్ని అందించాను. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నూతనంగా నెల్లూరు జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన రూప్‌కుమార్ యాదవ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం.దివంగత నేత ఎన్టీఆర్ శతజయంతి సందరర్భంగా భారతప్రభుత్వం ముద్రించిన వంద రూపాయల నాణేలను జిల్లా పార్లమెంటు టీడీపీ కమిటీ సభ్యులకు అందించి... ఎన్టీఆర్ స్ఫూర్తి, పరిపాలనదక్షతతో పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చిన మంత్రి ఆనం. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ.నెల్లూరుజిల్లా పార్లమెంటు టీడీపీ కమిటీకి ఎంపికైన ఆత్మకూరు నేతలను, రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని సత్కరించిన ఆనం రామనారాయణరెడ్డి. బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ తదితరులు.జిల్లాలో పార్టీ పటిష్టతకు సమర్థవంతమైన నాయకత్వంతో కూడిన జిల్లా కమిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేశ్ గారు నియమించారు. అనుభవం ఉన్న నాయకులు బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, సుదీర్ఘకాలం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పార్టీ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉంది... ఈ సమర్థవంతమైన టీమ్‌తో అందరిని సమన్వయం చేసుకుంటూ చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.



# బాలల ఆరోగ్యమే లక్ష్యంగా ఆర్బీఎస్కే సేవలు






**- డీఎంహెచ్‌వో డా. ఈ.బి. దేవి**

**అనంతపురము, డిసెంబర్26:(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఈ.బి. దేవి తెలిపారు.- డీఎంహెచ్‌వో డా. ఈ.బి. దేవి గారి ఆధ్వర్యంలో, ఆర్బీఎస్కే ఇన్‌ఛార్జ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) డా. విష్ణుమూర్తి గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 2,302 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో 2,04,206 మంది పిల్లలకు గాను 1,86,884 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని 1,741 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,36,763 మంది విద్యార్థులకు గాను 1,56,836 మంది విద్యార్థులకు ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయ్యిందని వెల్లడించారు.ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), వైద్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, భవిత కేంద్రాల్లో విద్యార్థుల వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.- ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలు (4డీలు) కలిపి ఇప్పటి వరకు మొత్తం 1,257 కేసులను గుర్తించామని డా. ఈ.బి. దేవి తెలిపారు. గుర్తించిన పిల్లలందరినీ స్క్రీనింగ్ అనంతరం ఆర్బీఎస్కే %--% డీఈఐసీ ఓపీ నంబర్ 99 ద్వారా నమోదు చేసి, అవసరమైన వారికి సంపూర?ంగా చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పుట్టుకతో వచ్చే లోపాల కారణంగా శస్త్రచికిత్స అవసరమైన పిల్లలకు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించామని తెలిపారు. ఈ విధంగా పిల్లల కుటుంబాలపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం పూర్తి వైద్య సహాయం అందిస్తోందన్నారు.అలాగే ఆర్బీఎస్కే చైల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వాహన సేవల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పిల్లలను డీఈఐసీ కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చి, చికిత్స పూర్తైన అనంతరం వారిని గ్రామాలకు ఉచితంగా తిరిగి చేరవేయడం జరుగుతోందని వివరించారు. ఈ రవాణా సౌకర్యం వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయన్నారు.స్క్రీనింగ్‌లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ) ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్సలు కొనసాగిస్తున్నామని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల అప్రమత్తత ఎంతో కీలకమని డా. ఈ.బి. దేవి తెలిపారు. ఆర్బీఎస్కే బృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకము కలిసిన కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ

**ఎమ్మిగనూరు డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ):** పార్లమెంట్ టీడీపీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన గుడిసె కృషమ్మ మరియు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.కర్నూలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన గుడిసె కృష?మ్మ ,నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ భాస్కర్ల చంద్రశేఖర్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెక్రటరీలు మరియు ఇతర కమిటీ సభ్యులుఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు, తమ నియామకాలకు మార్గదర్శకత్వం, సహకారం అందించినందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బీవీ జయంగేశ్వర్ రెడ్డి నూతన పార్లమెంట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పార్టీ బలోపేతం, ప్రజాసేవ లక్ష్యంగా సమన్వయంతో ఎని చేయాలని సూచించారు.ఈ నియామకాలుతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వం, ఆశీస్సులతో సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు.ఈ సమావేశంలోపట్టణ, మండల కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన మజ్జిలపేట గ్రామ యువకుడు

- ఒకేసారి 3 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పైడి సతీష్
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు , గ్రామస్తులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మజ్జిలపేట గ్రామానికి చెందిన యువకుడు పైడి సతీష్ తన అసాధారణ ప్రతిభతో సత్తా చాటుకున్నాడు. ఎటువంటి కోచిం గ్ లేకుండా స్వీయ అధ్యయనం , పట్టుదలతో ఒకేసారి 3 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి తన ప్రతిభ కనబరిచాడు. దేశవ్యాప్తంగా అత్యంత పోటీగా జరిగే యూ.పి.ఎస్.సి ద్వారా గ్రూప్ బి నర్సింగ్ ఆఫీసర్ , ఎ. ఎం. ఐ. ఐ.ఎస్ లో నర్సింగ్ ఆఫీసర్ , తెలంగాణ లో ఎం. హెచ్.ఎస్.ఆర్.బి , 51 ర్యాంకు తో నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలను సంపాదించాడు.తన కుమారుడు ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల పైడి రమణమూర్తి , వెంకటమ్మ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మజ్జిలపేట గ్రామానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ ,మాజీ సర్పంచ్ జనక చక్రవర్తి ,సువ్వారి రమణ మూర్తి ,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.పైడి సతీష్ విజయం నేటి యువతకు బలమైన సందేశంగా నిలవాలని , విద్యపై నిబద్ధత కలిగి ప్రతీ ఒక్క యువకుడు పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాస్టారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ప్రస్థానం



**పెద్దకడబూరు డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** జనవరి 18న చలో ఖమ్మం జరుగుతున్న శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండిఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు పెద్ద కడుబూరు మండలంలో భాస్కర్ యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తర ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ 26 కు 100 వందేళ్ళ పూర్తి చేసుకున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అప్పటినుంచి ఇప్పటివరకు ఆళ్లు పెరగాని పోరాటాలు చేస్తూ పేదల పక్షాన నిలబడి నిలబడినటువంటి సిపిఐ పార్టీ కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగానే కాకుండా దేశవ్యాప్తికంగా అప్పుడప్పుడే నేలకుంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నటువంటి వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని వారన్నారు అదేవిధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం పేద రైతులను ఆదుకుంటామని చెప్పి ఈరోజు రైతులకు గిట్టుబాటు సరిగ్గా లేక అన్నదాత సుఖీభవ పేరుతో ఒకరికి పడి ఇంకొకరు లేక నో డేటా ఫండ్స్ తో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు వారన్నారు కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి షేక్షావల్లి ఇస్మాయిల్ మమ్మద్ మండల సహాయ కార్యదర్శి తిక్కన్న నాగేష్ గోపాల్ వీరేష్ దస్తగిరి తదితరు నాయకులు పాల్గొన్నారు

## .క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎజ్రాశాస్త్రి శ్రీమతి నిర్మలశాస్త్రి.

కేక్ కట్ చేసి,టపాసులు కాల్చారూ.



**డిసెంబర్.. 26( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ఫ** జీలుగుమిల్లి మండలం పాలచర్ల గ్రామంలో గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బ్రదర్ బి,ఎజ్రాశాస్త్రి శ్రీమతి నిర్మలశాస్త్రి ఆధ్వర్యంలో గ్రేస్ మందిర్ సంఘస్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి గ్రామస్తులందరికి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ రాజా జాన్సన్ గారు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు అనంతరం పాస్టర్ ఎజ్రాశాస్త్రి, నిర్మలాశాస్త్రి,ఆసిన్ గ్రేస్, షారోన్ గ్రేస్, యువకులు, పెద్దలతో కలసి 30%నెస్త్ర% లా కేక్ కట్ చేసి,టపాసులు కాల్చారూఅలాగే పాస్టర్ బి,ఎజ్రాశాస్త్రి మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచమంతా జరుపుకునే గొప్ప పండుగని క్రిస్మస్ అంటే క్రీస్తుని ఆరాధించడం కాబట్టి ఆత్మతోను సత్యముతోను క్రీస్తుని ఆరాధించాలని ఆయన చూపే ప్రేమ దయ కరుణ ఆశీర్వాదాలు అందరూ పొందుకోవాలని కోరుకున్నారు అలాగే సిస్టర్ నిర్మలాశాస్త్రి మాట్లాడుతూ క్రీస్తు నీ శిష్యులతో పాటు కొందరు స్త్రీలు కూడా వెంబడించి ఆరాధించారు కాబట్టి స్త్రీ పురుషులను బేధం లేకుండా అందరం కలిసి క్రీస్తు సువార్త ప్రపంచమంతా ప్రకటించాలని అన్నారుఈ వేడుకలో గ్రేస్ మందిర్ సంఘస్తులు, నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సి కె దిన్నెలో "కరెంటోళ్ల జన బాట" కార్యక్రమం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 26** .. ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి, ఐఏఎస్ ఇటీవల ప్రారంభించిన "కరెంటోళ్ల జన బాట" కార్యక్రమంలో భాగంగా, నేడు చింతకొమ్మదిన్నె మండలం రిమ్స్ సెక్షన్ పరిధిలోని ఇందిరా నగర్ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరి సేవ్యా నాయక్ పాల్గొని, గ్రామంలోని విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే " కరెంటోళ్ల జన బాట" ప్రత్యేక కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మహోత్తర కార్యక్రమం ప్రతి మంగళవారం మరియు శుక్రవారం ఆయా మండలాల్లో ఒక్కో గ్రామంలో నిర్వహించబడుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమకు ఎదురయ్యే విద్యుత్ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పరిధిలోని చుట్టుపక్కల 11 కేవీ లైన్, ఎల్‌టీ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అలాగే ప్రతి ఇంటిని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఏఈఈ రామకృష?తో పాటు సిబ్బంది మౌల, రామకృష?, సుబ్బరాయుడు, అల్లికార్జున, శివ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ వినియోగదారులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

గెలిచిన జట్లకు బహుమతులు అందించిన టిడిపి మండల నాయకులు



**నందవరం డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పూలచింత గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా పూలచింత గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బండే గురుస్వామి ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ లు మొదటి బహుమతి 20 వేలు,మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి రెండవ బహుమతి 10 వేలు ప్రధానం చేశారు.అందులో భాగంగా టోర్నమెంట్ లో శుక్రవారం ఫైనల్ మ్యాచ్ లో పూలచింత,గుడికల్ టీంలు తలపడగా గుడికల్ టీం గెలవగా గెలిచిన టీం కు మొదటి బహుమతి కింద ఇరవై వేలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,పూలచింత టీం కు ద్వితీయ బహుమతి పది వేలు రూపాయలు టీడీపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి అందజేశారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పార్థసారథి రెడ్డి హాజరైయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడికి గెలుపు కు ఓటమి తొలి మెట్టు అని గెలిచినా అహంకారం పనికి రాదని ఓటమిని గెలుపుతో సమానంగా చూడాలని సూచించారు.అనంతరం ముఖ్య అతిధులను ఆర్గనైజర్లు,క్రీడాకారులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజేంద్ర రెడ్డి,చిన్న కొత్తిలిబ్రహ్మానందరెడ్డి, హాలహర్విప్రభుదాసు, గురజాల శివారెడ్డి,మిట్ట సోమపురం వీరేష్,నది కైరవాడివీరారెడ్డి, ఇబ్రహీంపురం మారెప్ప,గణేష్,చాకలి ఈరన్న,వడ్డీ గిరి నరసింహులు,శ్రీనివాసులు మల్లికార్జున,బెస్త ఈరన్న, రియాజ్,జోహారాపురం ఏజీఖేల్, పేట రాముడు, వెంకటరాముడు,శివన్న, యరన్న,విజయ్, దస్తగిరి,హాలహర్వి బోయ ఎర్రం నాయుడు, ఎసేపు,ఆంధ్రయ్య,గాలి సంసోను, పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ మైదుకూరు





**%పోరుమామిళ్ళ డిసెంబర్ 26.12.2025 (ప్రజా జ్యోతి) ఎ...**ఈ దినం అనగా 26.12.2025 వ తేదీన రాజశ్రీ మైదుకూరుగారు పోరుమామిళ్ల సర్కిల్ ఆఫీస్, పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ మరియు శ్రీ అవధూత కాశినాయన పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ యొక్క సమగ్ర కార్యాచరణ, పరిపాలనా సామర్థ్యం, శాంతిభద్రతల నిర్వహణ, నేరాల గుర్తింపు మరియు ప్రజాసేవల అందజేతను అంచనా వేయుటకు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, స్టేషన్ నేంల రికార్డులు, ప్రాపర్టీ రిజిస్టర్లు మరియు జనరల్ డైరీలను పరిశీలించటం జరిగింది.స్టేషన్‌లోని సిబ్బంది బలం, విధుల కేటాయింపు పట్టికలు, క్రమశిక్షణ మరియు శాఖా ఆదేశాల పాటింపును సమీక్షించటం జరిగింది. స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రత, లాకప్ పరిస్థితి, మౌలిక సదుపాయాల లభ్యత, వాహనాల పరిస్థితిని కూడా తనిఖీ చేయడం జరిగింది.పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, పిటిషన్ల పరిష్కారం మరియు న్యాయస్థాన ఆదేశాల అమలును క్షుణంగా పరిశీలించటం జరిగింది.కార్యక్షమత, బాధ్యతాభావం మరియు ప్రజాముఖ పోలీసింగ్‌ను మెరుగుపరచుటకు అవసరమైన ఆదేశాలు మరియు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల %జ×, ఖ%. హేమ సుందర రావు గారు, పోరుమామిళ్ల %బా×, =. ఎ%. కొండారెడ్డి గారు, కాశినాయన %బా×, ్రా%. యోగేంద్ర గారు, స్టేషన్ సిబ్బంది మరియు పోరుమామిళ్ల మండల మహిళా పోలీసులు పాల్గోనడం జరిగింది.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వరజరాజులరెడ్డి



**డిసెంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ..** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే వరజరాజులరెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి పలు సమస్యలపై నేరుగా వినతులు స్వీకరించి వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు వారివారి సమస్యలను ప్రజా దర్బార్ లో పరిష్కరించుకోవాలని వివరించారు.

## అత్యంత ఘనంగా సీతారాముల వారికి లక్ష తులసి పూజ

జగన్నాధపురం పూజలో పాల్గొన్న
చైర్మన్లు శ్రీనివాస్ రామ్మోహనరావు





**పోడూరు ( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 26:** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన శ్రీ సీత రామస్వామి, అమ్మవార్లకు ధనుర్మాసం సందర్భంగా లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు శుక్రవారం ఉదయం అభిషేకాలు, కుంకుమ పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణలతో లక్ష తులసి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. జగన్నాధపురం కవిటం, పరిసర గ్రామాల నుంచి భక్తులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని స్వామివారిని దర్శించుకుని పూజను తిలకించారు. ఆలయ చైర్మన్ బొంతు శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, శ్రీ రామేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దశిక రామ్మోహనరావు, ఆ ఆలయ ఈవో విటాకుల రాజ, భక్తులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**డిసెంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...**గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 8 లక్షల రూపాయలు గ్రామ పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయల (మొత్తం 13 లక్షల) వ్యయంతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్,బచ్చల ప్రతాప్,ఆవుల రాజేశ్వర్ రెడ్డి,వార్డు మెంబర్ ఆది,శంకర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,సుబ్బారెడ్డి,ఈశ్వర్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,సునీల్,పంచాయతీ రాజ్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి,ఏఇ గణేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష?, అలాగే హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## దిన్నెపాటి బసి రెడ్డి వికాస్ పాఠశాలలో ఘనంగా వీర్ బాల్ దివస్ వేడుకలు



**చింతకొమ్మ దిన్నె మండలం ప్రజాజ్యోతి డిసెంబర్ 26 ...** ఎస్ నగర్ దిన్నెపాటి బసి రెడ్డి వికాస్ పాఠశాలలో వీర్ బాల్ దివస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే మతం మరియు దేశం కోసం ప్రాణాలర్పించిన గురు గోవింద్ సింగ్ జీ కుమారుల త్యాగం అజరామరమని పేర్కొన్నారు. వారి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ధైర్యవంతులుగా, దేశం మరియు ధర్మం కోసం ముందుండాలని సూచించారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి, సాహిబ్‌జాదాలు వంటి చారిత్రక వీరుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మరికొందరు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకొని తమ దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కో-డైరెక్టర్ శివకళా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా తెలుగుదేశం పార్లమెంటు ఉపాధ్యక్షుడు గా సీత వెంకటసుబ్బయ్య ఎన్నిక



**పోరుమామిళ్ళ డిసెంబర్ 26.12.2025 (ప్రజా జ్యోతి) ...**పోరుమామిళ్ళ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరవనీయులైన సీతా వెంకటసుబ్బయ్య గారిని సన్మానించడం జరిగినది ఆయన తెలుగుదేశం కడప పార్లమెంటు ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం వలన బలిజ కుటుంబ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేయడం అనేది ఈ కార్యక్రమంలో బలిజ బలిజ సంఘం సభ్యులు మరియు ఆయన అభిమానులు పాల్గొనడం జరిగింది.

## లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేస్తున్న మేనేజర్



**రాయచోటి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ముత్తూట్ ఫిన్ కార్ప్ లో బంగారు రుణాలు తీసుకున్న వినియోగదారులకు బ్రాంచ్ శాఖ శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ బ్రాంచ్ మేనేజర్ ఇంతియాజ్ మాట్లాడుతూ నవంబర్ 1 తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు బంగారు రుణాలు తీసుకున్న కస్టమర్ల పేర్లు ముత్తూట్ ఫిన్ కార్ కంపెనీ తరపున లక్కీ డ్రా నిర్వహించినట్లు తెలిపారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన రాయచోటి పట్టణానికి చెందిన తలారి తేజశ్రీ, కి ఏరియా మేనేజర్ నాగరాజు, రాయచోటి చిత్తూరు రోడ్ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇంతియాజ్ భాషా చేతులు మీదుగా డిన్నర్ సెట్ ని బహుమతిగా అందజేశారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది రాజు, రమణ, శీను, మహమ్మద్ అలీ, ఆంజనేయులు , షాజహాన్ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై మైదుకూరు పోలీసుల ఉక్కు పాదం

### మైదుకూరు పట్టణం లో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై,

### అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా!


### మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు


### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక!

**డిసెంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు, ఇండస్ట్రియల్ ప్రాంతం తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పట్టణంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.



## కృష్ణాపురం నవోదయ స్కూల్లో నిజ నిర్ధారణ కమిటీ పర్యటన.





### 7 మంది కమిటీ సభ్యులతో కత్తి ప్రణీత మృతిపై విచారణ.

**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్ డిసెంబర్ 26,ప్రజా జ్యోతి న్యూస్:**నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కృషా?పురంలోని జవహర్ నవోదయ స్కూల్ ను శుక్రవారం రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ పర్యటించడం జరిగింది. గత నెల 19 వ తేదిన నవోదయ స్కూల్లో మృతి చెందిన కత్తి ప్రణీత పదో తరగతి విద్యార్థి కేసు నమోదు చేసిన పోలీసులు నేటికీ నెల రోజులు గడుస్తున్న ఘటనకు సంబంధించిన పూర్తిస్థాయి విచారణలో జాప్యం జరిగిందని విద్యార్థి తల్లిదండ్రులు కత్తి రవి, లక్ష్మి ఆరోపణలు మేరకు 7 మంది సభ్యులతో నిజ నిర్ధారణ కమిటీ కృషాపురం నవోదయ స్కూల్ ని సందర్శించడం జరిగింది.కత్తి ప్రణీత మృతిపై పలు అనుమానాల అనేక విషయాలపై క్షుణంగా పరిశీలించి స్కూల్ యాజమాన్యాన్ని, ఈ కేసులో ఉన్న ఆత్మకూరు డిఎస్పి,ఐఓ మరియు ఇతర అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న నిజ నిర్ధారణ కమిటీ.నిజ నిర్ధారణ కమిటీ దృష్టికి వచ్చినటువంటి అనేక అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నిజనిర్ధారణ కమిటీ సభ్యులు ఈ ఘటనపై పత్రిక, మీడియా సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది అరవ పార్వతయ్య, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ మెంబర్ కొప్పాల రఘు, ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె ఖాజా రసూల్, గిరిజన సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, మల్లిక ఇందిరమ్మ, ఉపాధ్యాయుల సంఘం నేతలు మాల్యాద్రి పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్

### పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం!

### డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు!

### ర్యాష్ డ్రైవ్, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల వినియోగం, మైనర్ డ్రైవింగ్ పై కేసులు నమోదు చేస్తాం!

### కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరిక



**డిసెంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని ట్రాఫిక్ సి.ఐ తెలిపారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185 కింద కేసులు బుక్ చేయబడతాయన్నారు. నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10 వేలు లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15 వేలు లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని ట్రాఫిక్ సి.ఐ వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం.



**ముత్తుకూరు, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి)** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తామని ఎంపీడీవో నాగమణి తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీపీ సుగుణ అధ్యక్షత వహించగా అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరవుతారని ఎంపీడీవో తెలిపారు. పది ప్రభుత్వ శాఖల పనితీరుపై ఎంపిపి చర్చిస్తారని అన్నారు

## నాణ్యమైన విద్యుత్ అందించడమే కరెంటోళ్ల జనం బాట కార్యక్రమం లక్ష్యం

### తుగ్గలి మండల కరెంట్ ఏఈ సుజాత



**తుగ్గలి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) ...** తుగ్గలి మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామంలో తుగ్గలి మండల కరెంట్ ఏఈ సుజాత విద్యుత్ సిబ్బందితో ఇంటింటా పర్యటించారు. విద్యుత్ సమస్యలు ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని విద్యుత్ కనెక్షన్ విద్యుత్ భద్రత ప్రమాదాల నివారణ చర్యలపై క్షుణ?ంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు నిర్దేశిత గడువులోగా పరిష్కారం మార్గం చూపించాలని అధికారులను ఆదేశించారు పొలాల వద్ద స్మార్ట్ మీటర్లు, ఎర్తింగ్ భద్రతా చర్యలపై జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. నిరంతరం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్ అందించడమే కరెంటోళ్ల జనంబాట కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు.

## ఎస్సై జయప్పను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26 ..** రుద్రవరం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జయప్పను ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. శుక్రవారం మాల మహానాడు మండల అధ్యక్షులు గాలి పోతుల వెంకటేశ్వర్లు, గుర్రం ప్రభాకర్, గోస ఆనంద్, ఎద్దుల శ్రీనివాసులు, గంట సూరి, లింగం దిన్నె తిరుమలయ్య, గోస స్వామి దాసు, అశోక్, తదితరులు శాలువ పూలమాలలతో ఎస్సై జయప్పను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత అందుబాటులో బ్యాంకు సేవలు అందిస్తాం.

**.ఎమ్మెల్యే అమిలినేని.**

**ఏడీసీసీ బ్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు,బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి.**

**ఎన్నో ఏళ్ల కల నేడు సాకారం కానున్న ఏడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణం.**



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ..** నేడు కళ్యాణదుర్గం బ్రాంచి నూతన భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిది :లుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,సీఈఓ సురేఖ రాణి,పాల్గొని నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఒక రైతు కుటుంబం నుంచి వచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి ఉండటం మన ప్రాంత రైతులకు గొప్ప వరం.రాష్ట్రం అప్పుల్లో కోరుకుపోయినా ఎక్కడా తగ్గకుండా సంక్షేమ అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.మన వెనుకబడిన ప్రాంతం నేడు అభివ ృద్ధి వైపు నడుస్తోంది అనేందుకు నేడు బ్యాంకుకు భూమిపూజ చేయడం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా బ్యాంకు వెనుకవైపు స్థలం కేటాయించడం చూస్తుంటే నిజంగా మనం అభివ ృద్ధి వైపు అడుగులు వేస్తున్నామనే సాంకేతాలు కన్పిస్తున్నాయి.ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదవాళ్లు కూడా వాళ్ల పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని,వారిని ద ృష్టిలో ఉంచుకుని ఎద్యుకేషన్ లోన్లు మంజూరు చేయాలని,మన కళ్యాణదుర్గం ప్రాంతం హార్టికల్చర్ హబ్ గా వరల్డ్ బ్యాంకు ఎంపిక చేసిందని దీంతో మన బీటీపీ కూడా త్వరగానే పూర్తవుతుందనే నమ్మకం మరింత పెరిగిందన్నారు.గత ఐదేళ్లు వైసీపీ నాయకులకు ఏమాత్రం పట్టలేదని,కనీసం రెంట్ భవనంలో ఉన్నా అది చాలా అద్వాన్నంగా ఉందని మా సొసైటీ చైర్మన్లు చెప్పారు అంటే వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవాలని,గడిచిన ఐదేళ్లు ఇక్కడ మంత్రి ప్రజలను కూడా నమ్మేది కాదని ఆమె ఇంట్లోకి వెళ్ళాలి అంటే ఫోన్లు బయట పెట్టించింది అంటే ఆమె ఎలాంటి తప్పులు చేసిందో అని అర్థం చేసుకోవాలన్నారు.ఇక బ్యాంకు వరకు ప్రధాన రహదారి నుంచి రోడ్డు కూడా వేయించాలని సొసైటీ చైర్మన్ సీఈఓలను కోరగా తప్పకుండా రోడ్డు వేయిస్తామని,అలాగే సొసైటీ అధ్యక్షులు,డైరెక్టర్ల కోసం పైన హాలు,రూములు కూడా కట్టిస్తామని అది కూడా ఆరు నెలల్లో భవనం పూర్తి చేసి కార్యకలాపాలు సాగిస్తామని తెలిపారు ఈ ప్రాంతంలో ఏడీసీసీ బ్యాంకు ఏర్పడిన నాటి నుంచి కనీస వసతులు లేక,స్వంత భవనం కూడా లేకుండా ఇబ్బందులు పడిన బ్యాంకు సిబ్బంది,బ్యాంకు ఖాతా దారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్వంత భవనం కల సాకారం కాబోతోందని,తద్వారా ఈ ప్రాంతంలో ఏడీసీసీ బ్యాంకు కార్యకలాపాలు మరింత మెరుగై ఖాతాదారులకు సేవలు అందుతాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చాపిరి సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి,యల్లనూరు సొసైటీ చైర్మన్ అనిల్ కుమార్,బండమీదపల్లి సొసైటీ చైర్మన్ చిత్రలింగప్ప,శెట్టూరు సొసైటీ చైర్మన్ రంగప్ప చౌదరి,కంబదూరు సొసైటీ చైర్మన్ బాబయ్య,బ్రహ్మసముద్రం సొసైటీ చైర్మన్ అంకె ఓబులేష్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్,జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్,బీజేపీ నాయకుడు మల్లారెడ్డి,మండల పార్టీ నాయకులు గోళ్ళ వెంకటేషులు,ధనుంజయ,పాలబండ్ల శ్రీరాములు,కురుబ శివన్న,టీఆర్ తిప్పేస్వామి,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదోని మెడికల్ కాలేజిని పరిశీలించిన నరవ దంపతులు..



**పెద్దకడబూరు డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ):** గత వైసిపి ప్రభుత్వా హయంలో నిర్మించిన ఆదోని మెడికల్ కాలేజీ అర్ధాంతంగా ఆగి పోవుడంతో గురువారం రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమాకాంత రెడ్డి. కర్నూలు జిల్లా టిడిపి పార్లమెంటు అధికారి ప్రతి నిధిరాలు నరవశశిరేఖ పరిశీలించారు. ఈ సందరరేగా వారు విలేకరులతో మాట్లాడుతూ పి పి పి విధానం ద్వారా ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణం హర్షనీము. పిపిపి ద్వారా అసంపూర్తిగా ఉన్న ఆదోని మెడికల్ కాలేజ్ ని పూర్తి చేయడానికి ముందుకొచ్చిన కిమ్స్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గత ప్రభుత్వం కేవలం 25% మాత్రం నిర్మించి గాలికి వదిలేసిన ఆదాయాన్ని మెడికల్ కాలేజని, దేశవ్యాప్తంగా అమలులో ఉన్న పిపిపి విధానం ద్వారా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర?యించి చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి కిమ్స్ సంస్థ ముందుకు వచ్చింద. 475 కోట్లతో 58.44 ఎకరాల్లో మెడికల్ కాలేజ్,400 పడకల హాస్పిటల్, నర్సింగ్ కాలేజ్, హాస్టల్ నిర్మించబోతున్నారని చెప్పారు. మెడికల్ కాలేజీద్వారా ఆదోని ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, విద్యార్థులకు వైద్య విద్య తక్కువ ధరకే దొరుకుతుందనిచెప్పారు . వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజ్ అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు చేసినా, వీటిలో పాల్గొన్న సంస్థలను జైలులో పెట్టిస్తానని బెదిరించిన, అదరక ,బెదరక ముందుకొచ్చిన కిమ్స్ సంస్థకు ఆదోని ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. అధేవిధంగా . కేంద్ర మార్గదర్శలకు అనుకూలంగా వయబిలిటీ గ్యాప్ ఫండ్ లాంటి ప్రోత్సాహాలతో మెడికల్ కాలేజీ నిర్మాణానికి సహకరిస్తున్న చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు.తెలిపారు ... నర్వ శశిరేఖ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం అధికార ప్రతినిధి.

# నెత్తురోడిన కర్నూల్ --కడప జాతీయ రహదారి.

### ట్రావెల్స్ బస్సును ఢీకొన్న క్వాలిస్ వాహనం..నలుగురు మ ృతి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26 ఫ** ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామం వద్ద 40 వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న టొయోటా క్వాలిస్ (%ూా09 ూ౦% 0667) అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న సి జి ఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మ ృతులంతా హైదరాబాదుకు చెందిన వారుగా గుర్తించారు.ఈ రోడ్డు ప్రమాదంలో మొత్తం నలుగురు వ్యక్తులు మ ృతి చెందగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నిజాంపేటకు చెందిన గుండురావు, సిద్ధార్థ, నరసింహ, సిద్ధప్ప ఘటనా స్థలంలోనే మ ృతి చెందారు. శివసాయి, శ్రవణ్ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడి నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తిరుపతిలో క్యాటరింగ్ కోసం వెళ్లి తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న క్వాలిస్ వాహనం ట్రావెల్స్ బస్సును ఢీకొంది.ఘటన స్థలాన్ని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, సి.ఐ .బి వి.రమణ సందర్శించారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26 ...** అహోబిలం పారువేట ఉత్సవాలకు యూనెస్కో గుర్తింపుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద్వారా కేంద్ర ప్రభుత్వంచే క ృషి చేస్తున్నామని, అహోబిలేసుడి ఆశీర్వాధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని స్వామి వారిని ప్రార్థించానని, అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్రలో పాల్గొనడం అద ృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో మన ఊరు - మన గుడి, మన భాద్యత కార్యక్రమంలో భాగంగా అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్ర భక్తి శ్రద్దలతో జరిగింది. నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని అహోబిల పారువేట ఉత్సవ పల్లకిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అపురూప ఉత్సవం అహోబిలం అన్నారు. అహోబిలేసుడు తన కళ్యాణంకు రారాండని 33 గ్రామాల్లో, 45 రోజులు తిరిగి భక్తులను ఆహ్వానించిడం ప్రపంచ చరిత్రలో అరుదైన ఘట నగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభివరి?ంచారు. కాకతీయుల కాలం నుంచి 1000 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగించడం అభినందనీయం అన్నారు. స్వామి అమ్మవార్లే గ్రామాలకు వచ్చి తమ కళ్యాణంకు భక్తులను ఆహ్వానించిడం నంద్యాల జిల్లా భక్తులు చేసుకున్న పుణ్యం అన్నారు. 33 గ్రామాల్లో 45 రోజులు అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల పారువేట ఉత్సవంలో సేవ చేసే గుడి కట్టు, ఆయాకట్ల సేవలు గొప్పవన్నారు. స్వామి వార్లకు సేవ చేస్తున్న చెంచులు, పల్లకి మోసే బోయలు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, సాకాలి, మేదరి తదితర ఆయ కట్లను ఈ సందర్భంగా సన్మానం చేయడం మంచి సాంప్రదాయం అన్నారు. ఆ అహోబిలం స్వామి వార్ల ఆశీస్సులతో యూనిస్కో గుర్తింపుకు క ృషి చేస్తు న్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అహోబిల దేవ స్థానం ప్రధాన అర్చకులు వేణుగోపా లాచార్యలు, ఆలయ ముఖ్య సలహాదారులు శేతు రామస్వామి, అర్చకులు మధుసూదనా చార్యులు, మన ఊరు, మన గుడి జిల్లా పర్యవేక్షకులు శివ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాది, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్రంగా ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలి

**పోలవరం శాసనసభ్యులు- చిర్రి బాలరాజు**

**.సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు.**

**కాపు సంఘ నాయకులు కోల రాము,**

**.జనసేన నాయకులు పద్దం వెంకటక ృష.**

**.జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,**



**డిసెంబర్..26 (ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి)...** వంగవీటి మోహన్రంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా నివాళులువంగవీటి రంగా వర్ధంతిని పురస్కరించుకుని జీలుగుమిల్లి మండల కేంద్రంలోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వంగవీటి రంగా సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటక ృష?, చామన శేఖర్, కాపు సంఘ నాయకులు కోల రాము, కొర్ల సత్యనారాయణ, శాఖముడు సాయి తదితరులు పాల్గొన్నారు.


# ఏళ్ల తరబడి ఉన్న వివాదానికి శుభం కార్డు!



**డిసెంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** పెద్ద దర్గా ఉరుసు పూర్తయిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి నేడు కీలక ఘట్టానికి నాంది పలికారు. గత రెండేళ్లుగా కడప పెద్ద దర్గా సజ్జదే నషీన్, ముతువల్లి ఆరిఫుల్లాహ్ హుస్సేనికి మరియు రాష్ట్ర ముతువల్లిల సంఘం అధ్యక్షులు కె.ఎం. షకీల్ షఫీకి మధ్య తార స్థాయి లో నెలకొన్న వివాదాలకు నేడు హైదరాబాద్ లోని శ్రీనివాసరెడ్డి కార్యాలయం నందు శాశ్వత పరిష్కారం లభించింది. శ్రీనివాసరెడ్డి చొరవతో, ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరింది. ఈ రాజీ ప్రయత్నంలో కడప పట్టణ టీడీపీ అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, పెనుగొండ హజరత్ బాబా ఫక్రుద్దీన్ దర్గా సజ్జదే నషీన్ తాజ్ బాబా, కదిరి కుటాగుల దర్గా పీఠాధిపతి ఊబేదుల్లా కీలక పాత్ర పోషించారు. పెద్దల సమక్షంలో, శ్రీనివాసరెడ్డి మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. అందరూ కలిసిమెలిసి ఉండాలని, దర్గా అభివ ృద్ధికి సహకరించుకోవాలని నిర?యించుకోవడం శుభపరిణామం. సమస్య ఏదైనా సామరస్యపూర్వకంగా పరిష్కరించడంలో శ్రీనివాసరెడ్డి ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపితమైంది.

# బాధిత మహిళకు భీమా చెక్ ను అందించిన..ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు.

### సురక్ష భీమా యోజన చేసుకోండి,మీ కుటుంబాన్ని కాపాడుకోండి.



**కంబదూరు డిసెంబర్:26(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, ..** కంబదూరు మండల కేంద్రంలోని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నందు 2 లక్షల రూపాయల విలువ కలిగిన బీమా చెక్ ను బాధిత మహిళకు శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు రాంబాబు,మోహన్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.భర్త జంగం మంజునాథ అనారోగ్యం కారణాలతో చనిపోయినందున పి ఎం ఎస్ బి వై బీమా మొత్తాన్ని బాధిత మహిళకు అందజేశామని వారు తెలిపారు.కావున ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేయించుకుంటే , వివిధ కారణాలతో కుటుంబ యజమాని చనిపోతే , ఆ కుటుంబ సభ్యులకు ఈ స్కీమ్ ఎంతో ఉపయోగ పడుతుందని వారు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నీ విజేతగా హెచ్ కైరవాడి



**పెద్దకడబూరు డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ):**పెద్దకడబూరులో మండల కేంద్రమైన క్రిస్మస్ పండగ సందరరేగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో హెచ్ కైరవాడి జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్ పోరులో హెచ్ కైరవాడి, పెద్దకడబూరు జట్లు తలపడగా, కైరవాడి జట్టు విజయం సాధించింది. విజేతలకు టీడీపీ యువనేత ఇంద్రసేనారెడ్డి రూ.30,116 నగదు బహుమతిని అందజేశారు. రన్నరప్ గా నిలిచిన పెద్దకడబూరు జట్టుకు సీనియర్ మాజీ ఆటగాళ్లు రూ.20,116 బహుమతిగా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్ద కడబూర్ ఎస్సై నీరంజన్ రెడ్డి మరియు టిడిపి యువనేత నీలకంఠ రెడ్డి అలాగే టోర్నమెంట్ ఆర్గనైజర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## గుండెపోటుతో వ్యక్తి మృతి.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26 ...** రుద్రవరం మండలంలోని ముత్తలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బుచ్చర్ల నడిపి ఓబులేసు (49) అనే వ్యక్తి గుండెపోటుతో మ ృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు నడిపి ఓబులేసు గురువారం రాత్రి గుండెపోటుతో తీవ్ర అస్వస్థకు గురి కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడ కోలుకోలేక మ ృతి చెందాడన్నారు. మ ృతునికి భార్య ఓబుల సుబ్బమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారన్నారు.

## బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా

– ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగ అని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలొరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. మోహన్ రంగా 37 వ వర్ధంతి సందరరేగా ఆ మహనీయులను స్మరించుకుంటూ మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా తారక రామారావు తో కలిసి వేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల కోసం ,బడుగు ,బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మోహన్ రంగ అని కొనియాడారు. అందరికీ మన జీవితం మార్గదర్శకం , స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే తపనతో ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు.

## గుత్తిలో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.




**గుత్తి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ ...** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ లో కర్నూల్ రోడ్ లోని సిపిఐ పార్టీ ఆఫీసు నందు పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన మండల కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిరావే దినోత్సవ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది . ఈ సందరరేగా సీనియర్ కామ్రేడ్ డానియల్ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ భారతదేశపు గడ్డమీద సిపిఐ కి వంద సంవత్సరాల అనే నినాదంతో దేశమంతా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గుత్తి పార్టీ ఆఫీసులో కూడా ఘనంగా నిర్వహిస్తున్నాం అని ఉత్తర ప్రదేశ్ లోనే కాన్పూర్లో ఆవిరవేంచి అప్పటినుండి ఇప్పటివరకు స్వతంత్ర పోరాటంలో అదేవిధంగా ప్రజలకు కావాల్సిన కూడు గుడ్డ నీడ దున్నేవానికి భూమి కావాలని నిరంతరము ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నటువంటి కమ్యూనిస్టు పార్టీ వీరులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్ బాబు మండల సహాయ కార్యదర్శి వెంకట్ రాముడు పట్టణ సాయ కార్యదర్శిలు మహమ్మదా నజీర్ మధుసూదన్ రావు ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్బి రామంజి ,సురేష్ ,భాష, రామక ృష? ,షఫీ గోపాల్ బెస్తగిరి, కుమార్ ,నూర్జహాన్, మల్లీ ,ఓబులేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని,జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్.





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్...** నేడు కళ్యాణదుర్గంలోని టీడీపీ పార్టీ ప్రజావేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమను నిర్వహించడం జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు చాలా గొప్ప మనసున్న నాయకులని,మేము ఇక్కడి నుంచి పంపే ప్రతి దరకస్తును పరిశీలించి ఒక్క దరకాస్తు కూడా తిరస్కరించకుండా వారికి ఆర్థికంగా తోడుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 34 మంది బాధితులకు దాదాపు 18.20 లక్షల రూపాయలు చెక్కులను స్థానిక కూటమి నాయకుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,మండల కన్వీనర్లు కురుబ శివన్న,టీఆర్ తిప్పేస్వామి,గోళ్ళ వెంకటేషులు,సీనియర్ నాయకులు గాజుల శ్రీరాములు,గురుప్రసాద్,రామరాజు,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్,దండా వెంకటేషులు,అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి,జనసేన వీరమహిళ కల్పన,మున్సిపల్ వైస్ చైర్మన్ తిమ్మప్ప,జనసేన నాయకులు గంగరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**బద్వేల్ డిసెంబరు 26 (ప్రజా జ్యోతి న్యూస్) ...** బద్వేల్ పట్టణం లోని సిద్ధవటం రోడ్ మార్కెట్ యార్డ్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందరరేగా సదస్సును నిర్వహించడం జరుగుతున్నదని ఈ యొక్క కార్యక్రమాన్ని దివ్యాంగులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా బద్వేల్ బస్టాండ్ ఆవరణంలో దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి దివ్యాంగులకు కావలసిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసి దివ్యాంగులకు ఇచ్చిన ఇంద్రధనస్సు లాంటి ఏడు హామీలను కూడా వెంటనే అమలు చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందరరేగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందరరేగా జరుగుతున్న కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిధులు దివ్యాంగులందరూ పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఈ సందరగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ, గొడుగునూరు బాలరాజు పట్టణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, మహిళా సంఘం నాయకురాలు నాగమణి, ఓబయ్య, వెంకటసుబ్బయ్య, సభ్యులు వలిసాబ్ నాగూర్ వలి, హుస్సేన్, గురయ్యా, తదితరులు పాల్గొన్నారు.



## రజక ఆకాంక్ష సభలకు రజక సోదర సోదరీమణులు తరలి రండి



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26 ...** నంద్యాలలో ఈనెల 28న ఆర్కే ఫంక్షన్ హాల్లో రజక ఆకాంక్ష సభకు రజక సోదర, సోదరీమణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలనీ అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక కోరారు. ఈ సందరరేగా అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రజక మాట్లాడుతూ నంద్యాలలో జరిగే రజక ఆకాంక్షసభ ను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పాల్గొంటారని, ఇందులో కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రజక సంఘం గోస్పాడు మండల అధ్యక్షులు మదిలేటి, నడిపి సుబ్బరాయుడు, పెద్దమదిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## పెడన రాజకీయాలకు నూతన దిశ.

గూడూరు మండల తెలుగుదేశం నాయకత్వం గోపి నాగబాబు చేతికి.



**పోదూరు డిసెంబర్ 26 మనం న్యూస్ :** పెడన నియోజకవర్గం గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గోపి నాగబాబు ఎన్నికై, స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.ఈ నియామకానికి కారణమైన పెడన శాసనసభ్యులు కాగిత క ృష? ప్రసాద్‌కు క ృత్తివెన్ను మండలం దళిత నాయకులు,ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంద్రు గోపి హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దళిత వర్గాల అభివ ృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వాన్ని ప్రోత్సహించినందుకు ఎమ్మెల్యే నిర?యాన్ని వారు ప్రశంసించారు.ఈ సందరరేగా గోపి నాగబాబు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే తన ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యకర్తలతో కలసి అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.అలాగే తనపై విశ్వాసం ఉంచి ఈ గౌరవ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కాగిత క ృష? ప్రసాద్‌కు గోపి నాగబాబు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. పెడన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఈ నియామకం మరింత బలం చేకూర్చుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

## కడప జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన దువ్వూరు తెదేపా నాయకులు






**దువ్వూరు, డిసెంబరు 26 ( ప్రజా జ్యోతి )** కడప జిల్లా టిడిపి పారమెంట్ కార్యదర్శిగా నియమితులైన ఫరీద్ భాయ్ గారి ఇస్మాయిల్ ను దువ్వూరు తెదేపా నాయకులు సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు తాహీరు హుస్సేన్, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ సా,మాజీ పీహెచ్సీ చైర్మన్ అందె శ్రీను,కమ్ము భాయ్ గారి నాయబ్ రసూల్,ఇజావుద్దీన్,చిరాకి షరీఫ్,ఇమాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ప్రజాదర్బార్

– ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలొరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమ ఉద్దేశ్యమని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలొరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు ,ప్రభుత విప్ బోండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు .అర్జీలు స్వీకరించిన వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల మండల పూజ..






**కంబదూరు డిసెంబర్: 26(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, ..** కంబదూరు మండల కేంద్రం నందు అయ్యప్ప మాలా దారులు ,గురుస్వాములు సంయుక్తంగా శుక్రవారం మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు..స్థానికంగా వెలసిన అయ్యప్పస్వామి ఆలయం నందు మొదటిసారి దీక్ష కంకణం కట్టుకున్న వారితో కన్యపూజ కార్యక్రమాన్ని భక్తి ప్రవక్తచనలతో ఘనంగా జరుపుకున్నారు .సాయంకాలం ప్రత్యేక అలంకరణతో సిద్ధం చేసిన పల్లకిలో శ్రీ అయ్యప్ప స్వామి వారిని మేళ తాళాలతో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో న ృత్యం చేస్తూ పట్టణ పురవీధులలో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కన్నె స్వాములు, అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న... ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి -విజయ్ నాయక్ దంపతులు.





. జగదీశ్వరి విజయ నాయక్ దంపతులు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం.

. యువతకు వాలీబాల్ కిట్లను దంపతులు పంపిణీ చేశారు.

. వికలాంగ యువకుడికి 10,000 రూపాయలు ఆర్థిక వితరణ.

.ఏలూరు పార్లమెంట్ టెలికాం డైరెక్టర్ షేక్. సుభాని.

**డిసెంబర్. 26( ప్రజాజ్యోతి పోలవరం (ప్రతినిధి ),...** క్రిస్మస్ పండుగ సందర్భంగా మన్నెం మహిధర్ బయ్యన్నగూడెం మండలం ఆర్ సి ఎం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుత "¬హ%ా%క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని యేసుక్రీస్తు సందేశం తెలివియజేస్తుందని అన్నారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ ఆత్మ అని పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ క్రీస్తు ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామానికి చెందిన వికలాంగ యువకుడికి 10,000 ఆర్థిక సహాయం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి చేతుల మీదుగా అందజేశారు అలాగే గ్రామ యువతకు వాలీబాల్ కిట్లను దంపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ జేష'. రామక ృష?, ఏలూరు పార్లమెంట్ టెలికాం డైరెక్టర్ షేక్. సుభాని, కూటమి నాయకులు ఊప్పటి. వెంకట్రావు, చిన్నబాబు, రాజు, పాల్గొన్నారు.

## బద్వేల్‌లో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్



**బద్వేల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూ...** బద్వేల్ నియోజకవర్గ అభివ ృద్ధి మరియు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించారు. బద్వేల్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం నుండి అందాల్సిన సేవలను సత్వరం అందించేందుకు, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మార్వో శ్రీ ఉదయ భాస్కర్ రాజు, బద్వేల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (%=×%) పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అధికారుల సమక్షంలోనే పలు సమస్యలపై రితేష్ రెడ్డి చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు.

## ఆముదాలవలసలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస నియోజకవర్గంలో ఆముదాలవలస పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యం వద్ద శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆముదాలవలస గౌరవ శాసన సభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ గారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే గారి ద ృష్టికి తీసు కువచ్చారు.ప్రజల నుండి వచ్చిన పలు వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే కూన రవికు మార్ గారు, సమస్యల స్వరూపాన్ని తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పం దించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గ ృహ నిర్మాణం వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి వినతిపై బాధ్యతా యుతంగా చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలని స్పష్టం చేశారు. బూర్జ ,సరుబుజ్జిలి, ఆముదాలవలస మండలాలకు చెందిన అంగనవాడి కార్యకర్తలకు 5జి మొబైల్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

అర్బన్ సీఐ లింగప్ప



**బద్వేల్ డిసెంబర్ 26: (ప్రజా జ్యోతి న్యూస్) ...** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను ద ృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ లింగప్ప పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేయబడతాయన్నారు. నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10,000 లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15,000 లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమా లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతు బజార్ నందు మాత్రమే వ్యాపార కార్యకలాపాలు కొనసాగించుకోవాలి



మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) ...** శుక్రవారం నాడు మార్కెట్ దగ్గర రైతులతో మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లాడారు జనవరి 1,2026 నుండి సిద్ధవటం రోడ్డు లో గల రైతు బజార్ నందు మాత్రమే వ్యాపార కార్యకలాపాలు సాగించుకోవాలని సూచించారు. మార్కెట్ దగ్గర ఉన్న తోపుడు బండ్లు కూడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా రైతుబజార్ కే వెళ్లాలన్నారు రైతు బజార్ లో తప్ప మిగతా ఎక్కడా కూడా ఎటువంటి వ్యాపార కార్యకారపాలు చేయరాదని సూచించారు.

## నల్లగట్ల రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తీవ్ర దిగ్భ్రాంతి...



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 26..** ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామం సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మ ృతి చెందిన పై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. గాయపడిన వారికి తక్షణ వైద్య సాయం అందించాలని వైద్య అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టీడీపీ కార్యకర్త గోవిందప్ప మృతి. నివాళులు అర్పించిన.. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు డిసెంబర్: 26(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,...** కంబదూరు మండల కేంద్రం నందు టిడిపి కార్యకర్త నాగలాపురం రాజు తండ్రి గోవిందప్ప శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, మ ృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షఫీ, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, కార్పెంటర్ మెహబూబ్, చెక్ పోస్ట్ రవి, రాళ్లపల్లి రామకృష మహబూబ్ పీరా, కుమార్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలి

మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి.



**బద్వేల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) ..** వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించినట్లయితే అక్కడ సంపూర? ఆరోగ్యం ఉంటుందని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో తిప్పనపల్లిలో, శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ప్రతి వీధిలో డ్రైనేజీ, నీటి నిల్వ గుంతలు, తడి ప్రదేశాలు గుర్తించడం జరిగింది. ప్రతి ఇంటిలో లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. వారికి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. కాలువలలో అబేట్, నిల్వ ఉన్న నీటిలో లార్వా ఉత్పత్తి కాకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత 20 రోజులుగా తిప్పనపల్లి, దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. సుదూర ప్రాంతాలకు పోకుండా అవసరమైన మెడికల్ క్యాంపులను నిర్వహించి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. ఆ మేరకు సహకరిస్తే మెరుగైన ఆరోగ్యం అందుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దని, ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, వైద్య సిబ్బంది మల్లేశ్వరి, స్వరూపరాణులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన వారికి మంచి స్థానం కల్పిస్తాం

యువనేత రితీష్ రెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) ...** ఇటీవల జరిగిన పార్లమెంట్ కమిటీలో బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సీతా వెంకటసుబ్బయ్య ను పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గా, పార్లమెంట్ సెక్రటరీగా నియమితులైన బొజ్జ అరుణరాణి లను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు.. వారు మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారు అన్నారు.. పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి క ృషి చేయాలని వారిని సూచించారు. తమపై నమ్మకంతో జిల్లాస్థాయి రావడానికి క ృషి చేసిన వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని వారన్నారు. వారితో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన జి.బి. శివకుమార్ జన్మదిన వేడుకలు





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 26ఫ** గుడిబండ: జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి. శివకుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో సమన్వయకర్త ఈరలక్కప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మడకశిర మహిళా అధ్యక్షురాలు అంజలి, మాజీ డీలర్ అధ్యక్షులు నాగరాజ్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు భోజరాజ్, నటరాజ్, సాహిద్, కరి, లింగప్ప, రామప్ప, పెట్రోల్ బంక్ తిప్పేస్వామి, రామంజి, మంజు, ఇంద్ర, నాగమణి, మమత తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. శివకుమార్ సేవా కార్యక్రమాలను కొనసాగేలా కోరుతూ పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# 28 తేదీన ఆదివారం నాడు మంత్రి బహిరంగ సభ లో పాల్గొని విజయవంతం చేయండి

## టిడిపి మండల అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి



**రామాపురం డిసెంబర్ 26 ప్రజా జ్యోతి ...** 28 తేదీన ఆదివారం నాడు మంత్రి బహిరంగ సభ లో పాల్గొని విజయవంతం చేయండి రామాపురం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు హాజరై సభను విజయం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు %ుణూ% మండల అధ్య క్షులు గాలివీటి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు తెలుగు దేశం పార్టీ నాయకులు అనుబంధ సంఘాలు తెలుగు యువత తెలుగు విద్యార్థి విభాగం బిసి ఎస్సీ ఎస్టీ విభాగాలు తెలుగు మహిళా విభాగం తెలుగు రైతు విభాగం ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘం తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రజలు మహిళలు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# అంగరంగ వైభవంగా పది సంవత్సరాల వార్షికోత్సవం

**గోపవరం డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం గొడుగునూరు






గ్రామంలో 10 సంవత్సరాల వార్షికోత్సవం జరుపుకున్న సెవెంత్ డే చర్చి .ఈ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్న గ్రామస్తులు. ఈ కార్యక్రమానికి సెవెంత్ డే చర్చి ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ హాజరయ్యారు. చక్కటి దేవుని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి అందరికీ విందు భోజనం గ్రామస్తులు ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు పాటల పోటీ ఏర్పాటు చేశారు గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగింది. అలాగే కోలాటాలు కార్యక్రమాన్ని కూడా ఎంతో సందడిగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కి సహకరించిన దాతలు. తెలుగుదేశం పార్టీ నాయకులు గోడి జ్యోతి రెడ్డి. గోడి రవి కుమార్ రెడ్డి. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి . గొడుగునూరు సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి. జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి. తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు బైసాని ప్రతాపరెడ్డి యారవ రమణ రెడ్డి గారు. అలాగే ఈ కార్యక్రమాన్ని జరిపించిన వారు. గొడుగునూరు గ్రామస్తులు.

# బాలల ఆరోగ్యమే లక్ష్యంగా త్వరలో ఆర్బీఎస్కే సేవలు.డీఎంహెచ్ఓ.డా.ఈ.బి.దేవి.

**-ఆర్బీఎస్కే ద్వారా ఉచిత వైద్య పరీక్షలు.**

**అంగన్వాడీ కేంద్రలు,పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**అనంతపురం ప్రతినిధి : డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి). ..** అనంతపురం జిల్లాలో ఆర్బీఎస్కే ద్వారా బాలల ఆరోగ్యానికి సంపూర? సంరక్షణ బాలల ఆరోగ్యమే లక్ష్యంగా ఆర్బీఎస్కే సేవలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,డీఎంహెచ్వో డా.ఈ.బి.దేవి.గారు పత్రిక ప్రకటన రూపంలో మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు,చికిత్సలు విస్త ృతంగా నిర్వహిస్తున్నట్లు డా.ఈ.బి.దేవి తెలిపారు. వీరి ఆధ్వర్యంలో,ఆర్బీఎస్కే ఇన్ఛార్జ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్సీడీ) డా.విషు?మూర్తి గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 2,302 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా,వీటిలోని 2,04,206 మంది పిల్లలకు గాను 1,86,884 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.అలాగే జిల్లాలోని 1,741 ప్రభుత్వ పాఠశాలల్లో



చదువుతున్న 2,36,763 మంది విద్యార్థులకు గాను 1,56,836 మంది విద్యార్థులకు ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయ్యిందని వెల్లడించారు.ఏఎన్ఎంలు,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్హెచ్పీలు),వైద్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వారశాలలు,కేజీబీవీలు,గురుకులాలు,సంక్షేమ వసతి గృహాలు,భవిత కేంద్రాల్లో విద్యార్థుల వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు,బాల్యంలో వచ్చే వ్యాధులు పోషకాహార లోపాలు,ఎదుగుదల లోపాలు (4డీలు) కలిపి ఇప్పటి వరకు మొత్తం 1,257 కేసులను గుర్తించామని డా. ఈ.బి.దేవి తెలిపారు.గుర్తించిన పిల్లలందరినీ స్క్రీనింగ్ అనంతరం ఆర్బీఎస్కే %--% డీఈఐసీ ఓపీ నంబర్ 99 ద్వారా నమోదు చేసి,అవసరమైన వారికి సంపూర?ంగా చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు.పుట్టుకతో వచ్చే లోపాల కారణంగా శస్త్రచికిత్స అవసరమైన పిల్లలకు ఎన్టీఆర్ విద్యాసేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించామని తెలిపారు.ఈ విధంగా పిల్లల కుటుంబాలపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం పూర్తి వైద్య సహాయం అందిస్తోందన్నారు.అలాగే ఆర్బీఎస్కే చైల్డ్ ట్రాన్స్పోర్ట్ వాహన సేవల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పిల్లలను డీఈఐసీ కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చి,చికిత్స పూర్తైన అనంతరం వారివారి గ్రామాలకు ఉచితంగా తిరిగి చేరవేయడం జరుగుతోందని వివరించారు.ఈ రవాణా సౌకర్యం వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయన్నారు.స్క్రీనింగ్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సామాజిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ) ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్సలు కొనసాగిస్తున్నామని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల అప్రమత్తత ఎంతో కీలకమని డా.ఈ.బి.దేవి తెలిపారు.ఆర్బీఎస్కే బ ృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఘనంగా సిపిఐ 101వ ఆవిర్భవ దినోత్సవం.

**భారతావని సిగలో వందేళ్ళ త్యాగాల ఉద్యమ చరిత్ర సిపిఐ పార్టీదే.**

**దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సోషలిస్ట్, సామాజిక భావనలు ముందుకు తెచ్చిన ఘనత సిపిఐ దే.**

**మత ఉన్మాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తాం.నియోజకవర్గ కార్యదర్శి గోపాల్.**




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ..** నేడు స్థానిక కళ్యాణదుర్గం టీ సర్కిల్ నందు పట్టణ కార్యదర్శి ఓంకార్ అధ్యక్షతన సిపిఐ 101వ ఆవిరావే దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి,సిపిఐ రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులు బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఆవిరావే దినోత్సవం జరుపుకున్నారు.భారతావని సిగలో వందేళ్ల ఉద్యమ చరిత్ర సిపిఐదని,దేశంలో ప్రజాస్వామ్య,లౌకిక,సౌమ్యవాద సామాజిక,అభ్యుదయ భావనలు ముందుకు తీసుకు రావడంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని,మత ఉన్మాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా సిపిఐ శ్రేణులు ఉద్యమించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని,స్వాతంత్రం కోసం వందలాది ప్రాణ త్యాగాలతో పాటు మొదట సంపూర? స్వాతంత్ర తీర్మానం చేసిన ఘనత సిపిఐది అన్నారు.దున్నేవాడికే భూమి నినాదంతో దేశంలో లక్షలాది ఎకరాలు భూమి పేద ప్రజలకు పంచిందన్నారు.రాజభరణాల రద్దు బ్యాంకులో జాతీయకరుణ తోపాటు,ఫ్యూడల్,భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూనే,కార్మిక వర్గ పక్షపాతిగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వేలాదిమంది మంది బలిదానాలతో పాటు లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారు అన్నారు.సాగునీటి ప్రాజెక్టుల కోసం,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం,రాయల సీమకు క ృషా?జలాలు తరలించాలని అనేక ఉద్యమాలు నిర్వహించింది అన్నారు.జిల్లాలో లక్షలాది ఎకరాలు శివాయి జమ భూ పంపిణీ తో పాటు,ఫ్యాక్షన్ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా అనేక ప్రజాస్వానికి ఉద్యమాలు నిర్వహించిందన్నారు.కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోపాటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య, లౌకిక,సోషలిస్ట్,సామాజిక,రాజ్యాంగ భావనలకు వ్యతిరేకంగా మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావ డంతోపాటు సనాతన పేరుతో ఇతర మతాలు క్రింది కులాలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు.సనాతన మనుధర్మ మతోన్మాద భావనలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసులు నాయక్,హసీనా,ఏఐఎస్ఎఫ్ నాయకులు రజని పవన్,గీతమ్మ,గౌరమ్మ, నీలకంఠ తిమ్మప్ప ఎద్దుల నరసింహులు పాల్గొన్నారు.

# అచంచల భక్తి.. అడుగుడుగునా సాష్టాంగ ప్రణామం!





## గంగోత్రి నుంచి రామేశ్వరం దాకా.. 5000 కిలోమీటర్ల 'దండవత్' యాత్ర

**ఎటపాక,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**సాధారణంగా ఏదైనా కోరిక నెరవేరితే కొండపైకి నడిచి వెళ్తామని లేదా మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకోవడం మనకు తెలుసు. కానీ, ఎటువంటి స్వార్థం లేకుండా, లోకకల్యాణం కోసమే పరమాత్ముడిని నమ్ముకుని అసాధారణ రీతిలో యాత్ర సాగిస్తున్నారు శ్రీ ఉపేంద్ర పండిట్. గడ్డకట్టే చలిని, మండుతున్న ఎండను లెక్కచేయకుండా గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు సుమారు 5000 కిలోమీటర్ల మేర కేవలం సాష్టాంగ నమస్కారాలు చేస్తూ ఆయన సాగిస్తున్న పయనం భక్తులను విస్మయానికి గురి చేస్తోంది.రెండేళ్లకు పైగా నిరంతర తపస్సు..శ్రీ ఉపేంద్ర పండిట్ తన యాత్రను 2023, జూన్ 6న ఉత్తరాఖండ్లోని పుణ్యక్షేత్రం గంగోత్రి వద్ద ప్రారంభించారు. అప్పటి నుండి నేటి వరకు అంటే డిసెంబర్ 26, 2025 నాటికి ఆయన ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామానికి చేరుకున్నారు. ప్రతి అడుగులోనూ భగవంతుడిని స్మరిస్తూ, నేలపై సాష్టాంగ పడుతూ ఆయన ముందుకు సాగుతున్న తీరు చూస్తుంటే ఆధునిక కాలంలోనూ ఇంతటి భక్తి సాధ్యమా అనిపిస్తోంది.వెన్నంటే ఉండి సేవలందిస్తున్న కుమారుడు ఈ కఠినమైన ప్రయాణంలో తండ్రికి తోడుగా ఆయన కుమారుడు ప్రభాత్ రంజన్ నీడలా నిలుస్తున్నారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ,తండ్రి సంకల్పానికి అండగా ఉంటూ ఈ సుదీర్ఘ ప్రయాణంలో తగిన ఏర్పాట్లు చూసుకుంటున్నారు.లక్ష్మీపురం చేరుకున్న ఈ యాత్రికుడి పట్టుదలను చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. స్థానిక నివాసి రంబాల నాగేశ్వరరావు ఆయన భక్తి మార్గాన్ని, దేవునిపై ఆయనకున్న అచంచల విశ్వాసాన్ని అడిగి తెలుసుకున్నారు. "ఇలాంటి నిష్కామ భక్తి కలిగిన వ్యక్తుల గురించి సమాజానికి తెలియజేయడం మన బాధ్యత" అని నాగేశ్వరరావు కొనియాడారు.ప్రస్తుతం ఈ వార్త లక్ష్మీపురం పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. ఏ కోరికలు ఆశించకుండా కేవలం భగవత్ చింతనతో 5000 కిలోమీటర్ల ప్రయాణం సాగిస్తున్న ఉపేంద్ర పండిట్ పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com